నేడు ఛలో హైదరాబాద్ కార్యక్రమం 16లో..





# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 27, జులై 2024 16 పేజీలు







9వ పేజీలో...

## కేటీఆర్ కాళేశ్వరం సందర్శనలో

# మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి..?

**- పాఠశాలలో మృతి చెందలేదని ప్రిన్సిపాల్.. పాఠశాలలో మృతి చెందాడని విద్యార్థి బంధువుల ఆవేదన..!**



మెట్‌పల్లి, ప్రభాతవార్త: మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మెట్‌పల్లి పట్టణంలోని ఆరపేటకు చెందిన రాజారపు గణాధిత్య (13) అనే విద్యార్థి శుక్రవారం తెల్లవారు జామున అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.

8లో...












# వీటిడిఏ పనుల్లో వేగం పెంచాలి

**- సమీక్ష సమావేశాల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీటిడిఏ) పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వీటిడిఏ పనుల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీటిడిఏ పనులు ఎప్పుడు మొదలు పెట్టారు....? ఎక్కడి వరకు పూర్తి అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుడి చెరువులో బండ్ అండ్ పార్క్ నిర్మాణ పనులకు రూ. 12 కోట్లతో మొదలు పెట్టామని, వచ్చే నెలాఖరులోగా పూర్తి చేస్తామని టూరిజం శాఖ అధికారులు తెలిపారు. బండ్ పార్క్ పనుల్లో భాగంగా నటరాజ, సూర్య నమస్కారం విగ్రహాలు, అంఫీథియేటర్, ఇంటర్నల్ పాత్ వే, జోన్ వన్ ప్లాంటేషన్ పూర్తి కాగా, లాండ్ స్కేప్, గ్రానైట్ ఫ్లోరింగ్ తదితర పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. వీటిడిఏ పనుల్లో భాగంగా ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో దాదాపు ఎకరం విస్తీర్ణంలో రూ. 2 కోట్లతో మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని తిప్పాపూర్, మారుపాకలో మోడల్ లే అవుట్ పనులు తుది దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. బద్ది పోచమ్మ



ఆలయ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించి ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. శివార్చన స్టేజ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో వినోద్ రెడ్డి, టూరిజం శాఖ డిఈ విద్యాసాగర్, జేఈ జీవన్, ఆలయ ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, వీటిడిఏ సెక్రటరీ అన్సారీ, ఎస్టేట్ ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్ల బాధితుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించండి

**- సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను కోరిన సింగరేణి క్వార్టర్స్ బాధితులు**

**- ప్లకార్డులతో ముందుగా నిరసన, అనంతరం కెటిఆర్‌కు వినతి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** స్థానిక లక్ష్మీనగర్ వ్యాపార కేంద్రంలో క్వార్టర్లు కోల్పోతున్న బాధితుల సమస్యను ప్రధాన ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో ప్రస్తావించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ బిఆర్ఎస్ నాయకుడు, క్వార్టర్స్ పోరాట సమితి నాయకుడు తోట వేణుతో కలిసి సింగరేణి క్వార్టర్స్ బాధితులు శుక్రవారం కలిసి విన్నవించారు. కాళేశ్వరం సందర్శనకు వచ్చిన కెటిఆర్ ఎన్టీపీసీ



గెస్ట్‌హౌస్‌లో బస చేయగా, ఆయనను సింగరేణి క్వార్టర్స్ బాధితులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అంతకు ముందు సింగరేణి యాజమాన్యంకు వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు వెడల్పుతో క్వార్టర్స్ కోల్పోతున్నామని,దీనిపై హైకోర్టును కూడా ఆశ్రయించడంతో క్వార్టర్ల కూల్చివేత ప్రక్రియను నిలుపుదల చేయాలని ఆదేశించిందని, రోడ్డు వెడల్పు పేరుతో బాధితులకు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, న్యాయం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసు లక్ష్మయ్య, భాస్కర్, సతీష్, జావెద్, గంపల సమ్మయ్య, శ్రీనివాస్, నర్సింహా రాజు, సుజిత్, జెడ్సన్ రాజు, రవితేజ, తదితరులున్నారు.

# జూనియర్ కాలేజీ దారి బురదమయం

**- అవస్థలు పడుతున్న విద్యార్థులు - పట్టించుకోని అధికారులు**



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో అనేక సకల సౌకర్యాలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, అలాగే తెలంగాణ మోడల్ స్కూల్ నిర్మాణం చేశారు. కళాశాలకు, మోడల్ స్కూల్ కు పోవడానికి దారులు మాత్రం అంతంత మాత్రమేనని, దాదాపు డి 86 కెనాల్ నుండి ఆఫ్ కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సరియైనటువంటి దారి లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కొన్ని సంవత్సరాల నుండి ఎంతో మందికి మొర పెట్టుకున్న ఎవరు పట్టించుకోలేదని, వర్షాకాలం వచ్చిందంటే మోకాలు లోతు బురద లోతులో కాలేజీకి పోయే పరిస్థితి, ఇలాంటి పరిస్థితి చూసి విద్యార్థులు కాలేజీకి రావడం లేదని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలు అయిన ఏ ఒక్క అధికారి కూడా కాలేజీ గురించి పట్టించుకోవడం లేదని, కాలేజీలో సరైనా వసతులు ఉన్నా సరైనా దారి లేక ఇబ్బందులు పడుతున్నామని, కాలేజీ గ్రౌండ్ లో పిచ్చి మొక్కలతో నిండిపోయి ఒక ఎడారి లాగా కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు పై అధికారులకు దరఖాస్తు ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని, భావి భారత పౌరులను తయారు చేసే కళాశాల ఏ విధంగా



ఉన్నదో దీన్ని చూస్తే అర్థమవుతుంది. మండల కేంద్రానికి అన్ని వసతులు ఉన్న దారులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను చూసి ప్రజలు చలించిపోతున్నారు తప్ప అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని పలు విమర్శలు ఉన్నాయి. ఇంత పెద్ద మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల నిర్మించి ఎంతో మందిని, విద్యార్థులను, విద్యావంతులను చేద్దామనే ఒక గొప్ప ఆలోచనలతో అన్ని వసతులతో నిర్మిస్తే దానికి సరైనటువంటి దారులు లేక విద్యార్థులు రావడానికి సుముఖత చూపడం లేదని పలు విమర్శలు ఉన్నాయి. అదే విధంగా మోడల్ స్కూల్ నుండి జూనియర్ కాలేజీ వరకు పడారి గోడ నిర్మాణం చేశారని, ఆ గోడ వెంటనే దారి ఉండడం వల్ల అనేకంగా ట్రాక్టర్లు వ్యవసాయ పనులకు పోవడం వల్ల దారి మొత్తం బురదమయమై విద్యార్థులకు అనేక అవస్థలు పడుతున్నారు. అదే రహదారిలో కరెంటు పోల్స్ ఉండడం వల్ల ట్రాక్టర్లు పడారి గోడకు తాకి పడారి గోడ క్రాక్ వచ్చిన సందర్భం ఉంది. ఇంత జరిగిన ఏ అధికారి పట్టించుకోకపోవడంతో పలు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకోని దారి నిర్మాణం చేసి విద్యార్థులకు రహదారి సౌకర్యం కల్పించి జూనియర్ కాలేజ్ మోడల్ స్కూల్ కు విద్యార్థుల రోడ్డు సౌకర్యం కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దామరతోగు.. రంగాపూరం.. ఎన్‌కౌంటర్‌కు సిఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలి

**29న ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్‌ను పాటించండి..**

**మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ పిలుపు..**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఇటీవల రెండు రోజుల క్రితం దామరతోగు-రంగాపూర్ మధ్య జరిగిన ప్రభుత్వ ఏకపక్ష కాల్పులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు బాధ్యత వహించాలని, ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈ నెల 29న బంద్ పాటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జయశంకర్-మహబూబాబాద్- వరంగల్-పెద్దపల్లి (జెఎండబ్ల్యూపి) కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ శుక్రవారం విలేకరులకు పంపిన ఒక లేఖలో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని వాగ్దానం చేసి, అన్ని వర్గాల ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కేంద్ర ప్రభుత్వంతో కలిసి చీకటి ఒప్పందం కుదుర్చుకుని, సంయుక్తంగా మావోయిస్టు పార్టీని నిర్మూలించడానికి కగార్ ఆపరేషన్ దాడిని ఇద్దరు కలిసి తీవ్రతరం చేస్తున్నారని వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. అందులో భాగంగానే వందలాది మంది స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలతో ఒక సెక్టార్‌ను చుట్టుముట్టి దామరతోగు-రంగాపూర్ మధ్యలో మావోయిస్టు దళంపై ఏకపక్షంగా దాడి చేసారని వెంకటేష్ తన లేఖలో ఆరోపించారు. ఆ దాడిలో కా మ్రెడ్ నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ అమరుడయ్యాడని, ఇది పోలీసుల హత్య అని వెంకటేష్ తన లేఖలో ఆరోపించారు. అధికారం చేపట్టిన వెంటనే అటవీ ప్రాంతాలలో, గ్రామాలలో నిరంతరం పోలీసులు గాలింపులు చేయడం, చెక్ చేయడం, డ్రోన్స్, సైనిక హెలికాప్టర్లు తిప్పడం, కండిషన్లు పెట్టడం, పౌరహక్కుల నాయకులను, ఉద్యమ నాయకులను, ప్రజలను బెదిరించడం, అరెస్టులు చేసి జైల్లో పెట్టించడం చేస్తున్నారని తన లేఖలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలలోపే స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు వెళ్లి వరల్డ్ ఎకనామిక్స్ ఫోరం సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మరో ఐదుగురు సభ్యులు గల టీం సమావేశానికి హాజరై, ఆధానీ, విదేశీ పారిశ్రామిక ప్రతినిధులతో నాలుగు రోజులు సమావేశమై, అనేక ఒప్పందాలు చేసుకున్నారని, దేశ, విదేశీ పరిశ్రమలకు అన్ని రకాల రాయితీలు సౌకర్యాలు కల్పిస్తామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ప్రజలను నమ్మించే ప్రయత్నం ప్రభుత్వం చేసిందని మావోయిస్టు నేత తన లేఖలో వివరించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొని, ఎన్నడులేని విధంగా 37వేల 870 కోట్ల పెట్టుబడులను ఎంవోయులను ఒప్పందం చేసుకున్నారని, అందులో అధానీ, ప్రధాన వాటాదారుగా ఉన్నట్లు లేఖలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అధానీతో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని రంగాలలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలని ఒప్పందం కుదుర్చుకున్నాడని తన లేఖలో పేర్కొన్నారు. ఈ ఒప్పందం కుదిరిన వెంటనే వాటిని అమలు చేయాలంటే.. ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న ప్రజాసంఘాలను, మావోయిస్టు పార్టీని నిర్మూలించాలని ముందుగా దాడులు చేస్తున్నట్లు తన లేఖలో పేర్కొన్నారు. సామ్రాజ్యవాదుల దళారి నిరంకుశ పెట్టుబడిదారులతో చేసిన ఒప్పందాల మేరకు వాటిని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్ దాడిని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడానికి ఈ నెల మొదటి వారంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను సిఎం రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క కలిసి మావోయిస్టు పార్టీతో ప్రమాదం ఉందని, దానిని అణిచివేయడానికి అదనపు ఫోర్స్ పోలీసు బలగాలు కావాలని, బాడర్‌లో జాయింట్ టాస్క్‌ఫోర్స్‌తో ములుగు జిల్లా వెంకటాపూరం మండలం, అలుబాక, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కొండవాహిలో పోలీస్ క్యాంపులు పెట్టాలని, దానితో పాటు మంచిర్యాల-ఆసిఫాబాద్‌లో క్యాంపులు పెట్టాలని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు అధికంగా నిధులు కేటాయించాలని సిఎం కోరినట్లు వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. చత్తీస్‌ఘడ్-తెలంగాణ బాడర్‌లో ఏప్రిల్ 6న జరిగిన పిట్టవాడ ఎన్‌కౌంటర్, ఈ నెల 19న ఎలిమిడి అడవిలో జరిగిన ఎన్‌కౌంటర్ దామరతోగు-రంగాపూర్ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లన్ని పెట్టుబడిదారులతో ఒప్పందాలు అమలు చేయడంలో భాగంగానే ఈ ఎన్‌కౌంటర్‌లు అన్ని జరిగినట్లు మావోయిస్టు నేత వెంకటేష్ తన లేఖలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8నెలలు గడవకముందే నిరుద్యోగులు, విద్యార్థులు, సింగరేణి కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాలు చేస్తున్న వారిపై లాఠీలతో సమాధానం చెబుతున్నారని, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న ప్రజా సంఘాలను వివిధ సమస్యలపై ఉద్యమిస్తున్న ప్రజలపై, మావోయిస్టు పార్టీపై దాడులు చేస్తున్నారని, ఈ దాడులను ప్రజాస్వామిక వాదులు, ప్రగతిశీల మేధావులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు దామరతోగు-రంగాపూర్ మధ్య జరిగిన ఏకపక్ష కాల్పులను తీవ్రంగా ఖండించాలని, ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈనెల 29 సోమవారం నాడు ములుగు, భూపాలపల్లి జిల్లాల ప్రజలు బంద్ పాటించాలని, అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులను, విద్య, వివిధ వ్యాపారసంస్థల యజమాన్యాలను మావోయిస్టు నేత వెంకటేష్ తన లేఖలో విజ్ఞప్తి చేసారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి

### -కొలనూర్‌లో సీఎంఆర్ చెక్కుల అందజేత

### -కాంగ్రెస్ మండల నాయకుడు తిరుపతియాదవ్

కోనరావుపేట,ప్రభాతవార్త:

పేదలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని కాంగ్రెస్ మండల నాయకుడు వీరబోయిన తిరుపతి యాదవ్ అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కొత్తకొండ నర్సవ్వకు



రూ.15 వేలు,ఎండీ ఫిరోజ్‌ఖాన్ రూ.25 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సబ్బండ వర్గాల అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు,రైతులకు ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చిన ఘనత కేవలం సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. అందులో భాగంగా ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వమని నిరూపించుకుందన్నారు. ప్రజలు మెచ్చే పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు. అన్ని శాఖల,వర్గాల వారు మెచ్చే బడ్జెట్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.గత ప్రభుత్వం మాత్రం మాటల గారడీతోనే కాలం వెల్లదీసిందన్నారు.కేవలం ప్రభుత్వమే చేతల ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కమలాకర్,మంత్రి మహేష్,తాళ్లపల్లి విజయ్‌గౌడ్,బిట్ల అశోక్,వీరబోయిన ఎల్లయ్యయాదవ్ ,వీరబోయిన రాజయ్యయాదవ్,వీరబోయిన వెంకటియాదవ్‌లు ఉన్నారు.

## కార్గిల్ అమర వీర జవాన్లకు ఘన నివాళి

గోదావరిఖని, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో అమరవీర జవాన్లకు స్థానిక ప్రధాన చౌరస్తాలో ఘన నివాళి అర్పించారు. కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాండిల్స్‌తో అమరవీర జవాన్లకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, సంఘం అధ్యక్షులు గంగరాజు,




ఇ.శ్రీనివాస్, భాస్కర్, తిరుమల్ రెడ్డి, శంకర్ రావు, సలావుద్దీన్, వై.రాజమౌళి, లక్ష్మణ్‌సింగ్, ఠాకూర్, మొగిలి, శ్రీపాల్, ఎం.శ్రీనివాస్ చారి, మహేందర్, శ్రీనుబాబు, అశోక్, శ్యాం కుమార్, బి.రమేష్, శంకర్, వెంకటేష్, షేక్ మహబూబ్, ఎస్‌కె.ప్రసాద్, వాసుదేవ్, సాజిపాల్, కార్పొరేటర్లు కల్వల సంజీవ్, దొంత శ్రీనివాస్, ముస్తాఫా, పెద్దెల్లి తేజస్వి, కొమ్ము వేణు, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, దూళికట్ట సతీష్, సింహాచలం రత్నాకర్, కొప్పుల శంకర్ తదితరులున్నారు.

## నిబంధనలు పాటించాలని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ

జమ్మికుంట, ప్రభాత వార్త:

నిబంధనలు పాటించాలని వాహనదారులకు జమ్మికుంట సిఐ వరంగంటి రవి కౌన్సిలింగ్ చేశారు. జమ్మికుంట పట్టణ సిఐ రవి, ఎస్ఐ వివేక్ నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను పట్టుకొని అలాగే త్రిబుల్ రైడ్ చేసే వారిని, మైనర్ డ్రైవింగ్ చేస్తున్న పిల్లల్ని పట్టుకొని కౌన్సిలింగ్ చేశారు. వాహనదారులకు నెంబర్ ప్లేట్లు ఖచ్చితంగా ఉండాలని, లేనిచో జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**--- ఇసుక ట్రాక్టర్ పట్టివేత....**

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న డ్రాక్టర్ ను జమ్మికుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ సంపత్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నాగంపేట గ్రామ శివారులో ఒక ఇసుక ట్రాక్టర్ ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకోని పోలీస్ స్టేషన్ కి ఇసుక ట్రాక్టర్ ను తరలించి గరిగంటి వాసు అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ రవి తెలిపారు.

## గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్, రిమాండ్

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:

గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను ఎల్లారెడ్డిపేట పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించారు. గురువారం నమ్మ దగిన సమాచారం మేరకు ఎల్లారెడ్డిపేట శివారులోని ధూమాల బ్రిడ్జీ వద్ద కొంత మంది వ్యక్తులు




గంజాయి అమ్ముతున్నారనే సమాచారం రాగా ఎస్ఐ తన పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని, ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని పట్టుకొని విచారించగా, వారు చింతకింది భాను చందర్, గోనే ఉదయ్‌గా తెలుసుకొని, గత కొంత కాలం నుంచి గంజాయిని బానిసలై చెడు వ్యసనాలకు అలవాటు పడి డబ్బులు వృధాగా ఖర్చు చేస్తూ ఉండగా, వారు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో కరీంనగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి, దాన్ని అధిక ధరకు ఎల్లారెడ్డిపేట్ల రామ శివారులో పరిసర ప్రాంతాల వారికి అమ్ముతున్నారని తెలిపారు. వెంటనే వారిని అరెస్ట్ చేసి, గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, తదుపరి విచారణకు ఎల్లారెడ్డిపేట సిఐ బి.శ్రీనివాస్‌కు అప్పగించగా రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. గంజాయిపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రుల, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ వార్షిక బడ్జెట్‌లో మైనార్టీ శాఖకు 3,003 కోట్లు ప్రవేశ పెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ల చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఖాజా నజీముద్దీన్, జనరల్ సెక్రటరీ మహమ్మద్ ముబీన్ ఆధ్వర్యంలో, రామగుండం మజీద్ టర్నింగ్ అంబేద్కర్ చౌక్ దగ్గర కాంగ్రెస్ ముస్లిం మైనారిటీ సెల్ రామగుండం పట్టణ అధ్యక్షుడు ఎండి.యాసిన్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి రూ.3003 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు పెద్దెల్లి ప్రకాష్, మంద రవి కుమార్, తిప్పారపు శ్రీనివాస్, జావిద్ పాషాతోపాటు ముస్లిం మైనారిటీ నాయకులున్నారు.



## ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

### - అక్రమ ఇసుక రవాణాదారునిపై కేసు, రిమాండ్‌కు తరలింపు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:

మండలంలో ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ హెచ్చరించారు. తంగళ్ళపల్లి మండలంలోని అంకుశపూర్ గ్రామ శివారులో గల ఒర్రె నుంచి వివిధ గ్రామాలకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారంతో తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ సిబ్బంది కిష్టయ్య, శ్రీనివాస్, సంపత్‌తో కలిసి వెళ్లి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 23 టి 6057 ట్రైలర్ నెంబర్ 6056ను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమ లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ అంకుశాపూర్ గ్రామానికి చెందిన గౌరవేణి రాజుపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణా సమాచారం సేకరించిన కానిస్టేబుల్స్‌ను ఆయన అభినందించారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు



## నేరాలు-దారుణాలు

## మన్నెగూడెం గ్రామంలో రెండు గుళ్లలో చోరీ

భీమారం,ప్రభాతవార్త :

భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని రెండు ప్రముఖ గుళ్లలో



చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మన్నెగూడెం శివారులో గల శివాలయం,మల్లికార్జున ఆలయాల్లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండు గుళ్ల గుడి తాళాలు పగలగొట్టి గుడిలో చొరబడి రెండు హుండీలు బయటకు తీసుకవచ్చి హుండీ తాళాలు పగలగొట్టి అందులో గల నగదు చోరీ చేశారు.రెండు గుళ్లలో చోరీ జరిగిన సంఘటన స్థానికులను కలవరపెట్టింది.దీనిపై పోలీసులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గంజాయి కిట్‌తో గంజాయి తాగిన వ్యక్తి అరెస్ట్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ఇల్లంతకుంట మండలంలో తొలిసారిగా గంజాయి కిట్ సహాయంతో గంజాయి తాగిన వ్యక్తిని అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు పంపారు. సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ఇల్లంతకుంట ఎస్ఐ కే.శ్రీకాంత్ తెలిపిన



వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జమీర్ అనే ఆటో డ్రైవర్ చిన్న కోడూరు మండలంలో ఒక వ్యక్తి వద్ద గంజాయి తాగడానికి, కొనడానికి మహమ్మద్ జమీర్ కొనుగోలు చేశాడని, అది అనంతారంలో అమ్మడానికి వెళ్తున్నాడన్న సమాచారంతో ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద అతన్ని పట్టుకోవడం జరిగిందని సిఐ తెలిపారు., మహమ్మద్ జమీర్‌ను గంజాయి కిట్టుతో పరీక్షించగా, గంజాయి తాగినట్లు నిర్ధారణ అయిందని, ఇల్లంతకుంట మండల కేంద్రంలో గంజాయి కిట్టు సహాయంతో గంజాయి తాగిన వ్యక్తిని పట్టుకోవడం ఇది మొదటిసారి అని ఆయన పేర్కొన్నారు. జమీర్ వద్ద 100 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత గంజాయికి , డ్రగ్స్‌కి అలవాటు పడి తమ బావి జీవితాలను దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిని గమనించాలని ఆయన సూచించారు.

## ఘనంగా కార్గిల్ దివాస్ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

భారతీయ జనతా యువమోర్చ పట్టణాధ్యక్షుడు కలాల సాయిచంద్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఘన



నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1999నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు జరుపుకుంటుందన్నారు. భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలకు, ధైర్యానికి, త్యాగాలకు నివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాడవేని నరేష్, నాయకులు పీసరి నర్సయ్య, ఉరుమడ్ల చరణ్, సుదవేని మహేష్, సోరుపాక రమేష్, పోతుగంటి శ్రీను, చెట్లపల్లి సాగర్, సాదిగె మహేష్, నారాయణరెడ్డి, రంజిత్, నగేష్, అశోక్, ప్రకాష్, నవీన్, సాయి, రాజశేఖర్, సాయి, ప్రశాంత్, సంతోష్,రమణ, మణిదీప్, రంజిత్, అశోక్, అజయ్, రాహుల్, మహదేవ్, సన్నీ, లవన్ పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా మహిళా శక్తి పథకం

**కోరుట్ల, ప్రభాతవార్త**

మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా మహిళా శక్తి పథకం ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి, మెప్మా అడ్మినిస్ట్రేషన్ అధికారి



శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. మున్సిపల్ సమావేశ మందిరంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘ సభ్యులతో మహిళా శక్తి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూతనం దిస్తామన్నారు. మహిళా క్యాంటీన్‌తో పాటూ స్త్రీనిధి లింకేజ్, బ్యాంక్ లింకేజీల ద్వారా నిధులు సమకూర్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. రాబోయే సంవత్సరంలోరూ. 2.89కోట్ల రుణ సదుపాయం మున్సిపాలిటీ కల్పించాలని, ఈ నిధులు వ్యాపారా భివృద్ధికి కోసం వినియోగించుకోవాలని, మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని, సంఘాలలో లేని మ హిళలను సంఘాలలో చేర్పిం చాలని, వడ్డీలేని రుణాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఏఓ శ్రీనివాస్‌గౌడ్, డీసీయం సునీత, టీఎంసీ శ్రీరామగౌడ్, సీఓ, ఆర్‌పీలు, ఎఎల్ఎఫ్, టీఎల్ఎఫ్‌లు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కట్లకుంట వాసి మృతి

**మేడిపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని కట్లకుంట గ్రామానికి నూతిపెల్లి లక్ష్మణ్ అనే వ్యక్తి దుబాయి దేశం వెళ్లి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబానికి పెద్ద దిక్కుకోల్పోవడం, పేద కుటుంబ కావడంతో మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. మృతునికి ఇద్దరు కుమారులు అశ్విన్‌తేజ, రియాన్, భార్య అఖిలున్నారు.





## మెడికల్ క్యాంపు ఏర్పాటు

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

మండలంలోని బసంత్ నగర్ లో శుక్రవారం మెడికల్ క్యాంపు



నిర్వహించారు. విష జ్వరాల అవకాశం ఉండడంతో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపిడివో పి. శశికళ అన్నారు. జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, మండల పంచాయతీ అధికారి షబ్బీర్ పాషా, బసంత్ నగర్ మెడికల్ ఆఫీసర్ హరిత భవాని, పంచాయతీ కార్యదర్శి గంగా లక్ష్మి లు కార్యక్రమానికి హాజరయ్యారు.

## విద్యార్థులకు గ్లాసుల పంపిణీ

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

మండలంలోని బసంత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అదే పాఠశాలకు చెందిన ప్రస్తుత విద్యార్థులకు స్టీల్ గ్లాసులు



శుక్రవారం అందజేశారు. ఇటీవల 2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. తాను చదువుకున్న పాఠశాలకు సహాయం చేయాలని నిర్ణయానికి వచ్చి 200 గ్లాసులను శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. కాదాసు సంపత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మూసరి స్వామి, బోయిని సందీప్, మారుతి తో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గడ్డం



మల్లయ్య కుటుంబానికి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్త డా. సతీష్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండ్ర లక్ష్మణ్, రాచర్ల రాజేశం, గడ్డం శ్యాం, ఓదెలు, సారయ్య, ప్రభాకర్, కుమార్, సురేష్ పాల్గొన్నారు.

## సరైన ధ్రువ పత్రాలు లేని వాహనదారులపై తగిన చర్యలు తీసుకుంటాం

### -- ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

సరైన ధ్రువ పత్రాలు లేని వాహనదారులపై తగిన చర్యలు తీసుకుంటాం అని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జీ పై శుక్రవారం వాహనాల తనిఖీలు, హెల్మెట్ ధరించని వాహనదారులకు ఛాలన్ ను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పట్టణ సిఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ కృష్ణతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## అమ్మవారికి బోనమెత్తిన జువ్వాడి

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో పద్మశాలీ ఆహ్వానం మేరకు అమ్మవారికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి



నర్సింగరావు బోనమెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు,



అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం పద్మశాలీ కుల సంఘ సభ్యులు జువ్వాడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం, ఆడెపు కమలమధు, జిందం లక్ష్మీనారాయణ, కార్యదర్శి మేకల నర్సయ్య, ఎంబెరి సత్యనారాయణ, అన్నం అనీల్, దివాకర్, ప్రసాద్, లక్ష్మీపతి, గంగాధర్, ధనుంజయ్, గణేష్, నారాయణ, శ్రీనివాస్‌సుజాత, కటుకం జగదీశ్వర్, గుంటుక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు

### -- తప్పిన ప్రాణ నష్టం...

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

గత వారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షానికి పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామానికి చెందిన మడక పోచయ్య ఇంటి గోడ శుక్రవారం కూలిపోయింది. ప్రమాద సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. దీంతో అక్కడున్న గ్రామస్తులు, ఇంటి వారు ఊపిరి పీల్చుకున్నారు. వర్షాలకు గోడలు పూర్తిగా నాని కూలినట్లుగా స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు పోచయ్య అధికారులను వేడుకుంటున్నాడు



# ఆనందోత్సవాన్ని నింపిన జగిత్యాల ఆల్ఫోర్స్

జగిత్యాల వార్త

## బాలికల జూనియర్ కళాశాల స్వాగతోత్సవ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సాంస్కృతిక కార్యక్రమాలతో నూతన ఉత్సాహం కలుగుతుందని,వివిధ కార్యక్రమాలను చాలా ఉషారుగా పూర్తి చేయవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి స్థానిక ఒక ప్రవేట్ వేడుక మందిరంలో ఆకాశమే హద్దుగా స్వాగతోత్సవ్ పేరుతో వైభవంగా నిర్వహించినటువంటి కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు .అంతకుముందు వారు చదువులు తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి సాంప్రదాయబద్దంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు.నేడు చాలా మంది విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని అనుకున్న లక్ష్యాలను చాలా సులభంగా ఛేదిస్తున్నారని చెప్పారు.ప్రతి ఒక్కరు తరగతి గదుల్లో చాలా ఉత్తమంగా వ్యవహరించి శ్రద్ధతో ఏకాగ్రతతో అధ్యాపకులు బోధించే విషయాలను సమగ్రంగా విని విశ్లేషించుకోవాలని కోరారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు కావాల్సిన వనరులను సమకూర్చి వారిని అగ్రశ్రేణిలో నిలుపేందుకు ప్రోత్సాహం అందించి సాధించే దిశగా పయనించాలను సూచించారు.మన దేశం నుండి రాష్ట్ర ప్రతినిధులు అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తూ విద్యార్థులను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తూ వారికి ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తున్నారని చెప్పారు.వివిధ పనులకు ఆకర్షితులై ఉజ్వల భవిష్యత్తు వృదా చేసుకోవద్దని చెప్పారు.చిన్ననాటి నుండే ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి ప్రతీకంగా ఉండాలని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ మై ఫ్రెండ్ జయ్ సియరామ్ ఐయ్ జయ్ సియరామ్,గువ్వా కోరికంతో,చలియా చలియా నృత్యాలు చాలా అలరించాయి.వార్షిక ప్రణాళికల్లో భాగంగా నిర్వహించిన వెలు పరీక్షలల్లో క్రీడల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డా.వి.నరేంధర్‌రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు.ముఖ్యంగా తల్లిదండ్రుల ఆశయాలను ఎప్పటికప్పుడు సాధిస్తూ వారి దృష్టిలో అత్యుత్తమ పిల్లలుగా ఖ్యాతి ఘడించాలని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.






## జగిత్యాల జిల్లాలో నేల కూలిన బారి వృక్షం

### మళ్లీ అడవిలోకి ట్రాన్స్ లోకేష్

### దాతల కోసం ఎదురుచూపు,ప్రకృతి ప్రకాష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో జగిత్యాల జిల్లా రాజారాం రోడ్డు ప్రక్కన భారీ మర్రి వృక్షం నేల తడిసి ఉండడంతో గాలులకు నేలకూలింది.కాగా ఎన్నో నేలరాలిన వృక్షాలను ఒక చోట నుండి మరొక చోటికి తరలించి జీవం పోసిన అనుభవం ఉన్న రాజన్న సిరిసిల్లకు చెందిన ప్రకృతి ప్రకాష్‌కు జగిత్యా జిల్లాలో భారీ వృక్షం నేల కూలింది.అనే సమాచారం వెళ్లడంతో ఆ చెట్టును మళ్లీ రక్షించేందుకు సిద్ధమయ్యాడు ప్రకృతి ప్రకాష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేలరాలిన వందేళ్ల భారీ వృక్షాన్ని మూడు నెలల పాటు నీళ్లు పోసి చెట్టుకు ప్రాణం తెప్పించి మళ్లీ అడవుల్లో భారీ క్రేన్లద్వారా చెట్టును నాటించి జీవం పోశారు.అదే పద్దతిలో జగిత్యాల జిల్లాలో నేల కూలిన ఈ వృక్షాన్ని సారంగాపూర్ అడవుల్లో పెట్టేందుకు సిద్ధమవుతున్నారు.ఈ వృక్షాన్ని ఒకచోట నుండి మరోచోటుకు తీసుకువెళ్లేందుకు మొదటగా ఈ వృక్షాన్ని కట్టర్ల ద్వారా ట్రిమ్ చేయాలి,రెండు 40 టన్నుల క్రేన్లు,జెసిపి,ఓపెన్ టాప్ వెహికల్,ఆరు మంది పనివారు ఉంటుంది.దాదాపు ఇవన్నీ ఇంటికి 60 నుండి 65 వేల వరకు ఖర్చు అవుతుందని,ప్రకృతి ప్రేమికులు,జిల్లా కలెక్టర్,అదికారులు,జిల్లా కాలేజి విద్యార్థులు కరెస్పాండెంట్స్‌లు 65 వేలు,సహాయం అందిస్తే,ఈ భారీ వృక్షం మళ్లీ జీవం పోసుకుంటుందని,మన పిల్లల బావితరాలకు ఇలాంటి చెట్లు,జీవ వాయువును పంచుతూ ఆరోగ్యంగా జీవించేటట్లు ఎంతో సహకరిస్తాయని ప్రకృతి ప్రకాష్ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.ఎవరైనా సహాయం అందించాలనుకుంటే ఫోన్‌పే 8985101214. లేదా నేరుగా ఇవ్వచ్చని పేర్కొన్నారు.



## నీటి నిలువ లేకుండా చూసుకోవాలి

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు.శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ 3 వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె స్థానికులతో మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజుల కొకసారి మార్చాలని,అలాగే ఖాళీ స్థలాల్లో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని కొబ్బరిబొండాలు ,ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో ఉంచకుండా చూడాలని సూచించారు.కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ ఉంటుందని వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు.మున్సిపల్ అధికారులకు రోడ్లు,కాలువలను రోజు శుభ్రం చేయాలని,ఎక్కడా చెత్తా కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,శానిటేషన్ అధికారులు,శానిటేషన్ సిబ్బంది,వార్డు తదితరులు పాల్గొన్నారు.



## బీర్‌పూర్ సహకార బ్యాంక్ మెంబర్ కెడిసిసి జిల్లా డైరెక్టర్‌గా ఎన్నిక

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం మంగెల గ్రామానికి చెందిన



మందాటిసాగర్ కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్‌గా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.తన మీద నమ్మకంతో జిల్లా డైరెక్టర్‌గా ఎంపిక చేసిన రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీంధర్‌రావు,ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు,అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర బడ్జెట్ జనరంజకం

### సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.రైతులు,మహిళలు,బిసిలు,ఎస్సీ ,ఎస్టీ,మైనార్టీలకు సంక్షేమ ఫలాలు అందనున్నాయన్నారు.ఆరు గ్యారెంటీల అమలుకు స్పష్టమైన ప్రస్తావన ఉందని,నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు,నిరుద్యోగులకు శిక్షణ,స్కిల్ యూనివర్సిటి అంశాలు నిరుద్యోగులకు ప్రయోజనం కల్గిస్తాయన్నారు.వ్యవసాయ రంగానికి పెద్దపీట హర్షణీయమని ,అభివృద్ధి,సంక్షేమం జోడు గుర్రాలుగా బడ్జెట్ రూపకల్పన అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉందని పేర్కొన్నారు.

## బీర్‌పూర్ మండల నూతన తహాశీల్దార్ బాధ్యతల స్వీకరణ

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలానికి చెందిన తహాశీల్దార్ ఇటీవల బదిలీపై వేరొక చోటికి వెళ్లడంతో అతని స్థానంలో నూతన తహాశీల్దార్‌గా ఎ.శ్రీనివాస్ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.అతని వెంట డిప్యూటీ తహాశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.



## బిజెపి మోర్చా ఆధ్వర్యంలో రాస్తారోకో

ధర్మపురి,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళిత,బడుగు బలహీన వర్గాల కోసం కేటాయించే నిధులను తగ్గించారని,అలాగే ధర్మపురి నియోజకవర్గానికి నిధులను కేటాయించలేదని పేర్కొంటూ స్థానిక జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు,బిజెపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గానికి వేలాది కోట్ల రూపాయలను కేటాయింపు చేసుకున్నారని,ఎస్సీ రిజర్వేషన్ అయినటువంటి ధర్మపురి నియోజకవర్గానికి ఎలాంటి నిధులను కేటాయించలేదని విమర్శించారు.దళితులను కేవలం ఓటు బ్యాంకు కోసం వాడుకొని దళితుల సంక్షేమాన్ని విమర్శించారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిచో దళితలందరం కలిసి సమైక్యంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్,దళిత మోర్చా,బిజెపి నాయకులు రాంబాబు,బండారి లక్ష్మణ్,ఓరుగంటి చంద్రశేఖర్,పిల్లి శ్రీనివాస్,సంగెపు గంగారాం,బెజ్జారపు లవన్,గాజు భాస్కర్,పల్లెర్ల సురేందర్,స్తంభంకాడి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




# చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభంపై మాట తప్పని సీఎం రేవంత్‌రెడ్డి

**- సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

మల్లాపూర్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చక్కెర కర్మాగారాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్ధవం అధికారంలోకి వచ్చాక తెరిపిస్తామని ఇచ్చిన హామీకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండడం ఎంతో సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చక్కెర కార్మాగారం ముందు వందలాది మంది రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో రాష్ట్ర రైతాంగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రంగంలో చక్కెర ఫ్యాక్టరీలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కాలక్రమంలో రాష్ట్రంలో అధికారానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రైవేటు యాజమాన్యానికి వాటాలు విక్రయించి ప్రైవేట్ రంగంలో నడిపిందని ఆ సమయంలో టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితలు టిఆర్ఎస్ ప్రభుత్వంలోకి వస్తే రాష్ట్రంలోని నిజాం చక్కె కర్మాగారాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నడిపిస్తామని రతులకు తద్వారా ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించారని కానీ పది సంవత్సరాల రాష్ట్రంలో అధిఆకరంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ చక్కెర ఫ్యాక్టరీలను తెలిరిపించలేకపోయిందని అన్నారు. శాసన సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మూసివేసిన చక్కెర ర ఫ్యాక్టరీని తక్షణం తెరిపిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. మాట తప్పకుండా మడమ తిప్పని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిన్న శాసన సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఈ ఫ్యాక్టరీలను పునరుద్ధరణ కోసం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారని రైతులు, నిరుద్యోగులు ఎంతో ఆనందంగా ఉన్నారని మాట తప్పని రేవంత్‌రెడ్డిని అభినందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అల్లూరి మహేందర్‌రెడ్డి, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు పూదరి నర్సాగౌడ్, కడకుంట్ల సాయి, నల్ల బాపురెడ్డి, సిరిపురం సత్తయ్య, కొత్తపెల్లి రాజేందర్, చింతామణి చిన్నారెడ్డి, వెంకట్‌రెడ్డి, గడ్డం లింగారెడ్డి, అంతడుపుల నర్సయ్య, బూస రాజేశ్వర్ తదితరులతో పాటు వందలాంది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రముఖ వైద్యులు రమేష్‌రెడ్డి**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

పట్టణ, మండలంలోని ప్రాంత ప్రజలకు సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్‌రెడ్డి ఎండి, ఫిజీషియన్ వర్షాకాల దృష్ట్యా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్ వ్యాదుల భారీన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంట్లో మరియు పరిసరాలు ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఇళ్ళలో కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్‌లలో నిలిచిపోయిన నీటిని తొలగించి దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. ఇంటిలో వాడకుండా ఉన్న కూలర్స్ లో నీరు నిల్వ ఉంచకూడదని అలా ఉన్నచో అంటీలార్వా దోమలు తయారవుతాయని పేర్కొన్నారు. వర్షాకాల దృష్ట్యా గోరువెచ్చని నీటిని వడపోసుకొని త్రాగాలని, వేడి ఆహార పదార్థాలు భుజించాలని ప్రజలను కోరారు.



## ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో జిల్లా కలెక్టర్ పలు ప్రశ్నలు అడిగారు. పిల్లలతో అకాడమీ ఇయర్ సెలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రాయడం, చదవడం గణితం, ఇంగ్లీష్, హిందీ సెలబస్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులను సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గోదావరి నది తీర ప్రాంతాలైన ఎద్దండి గ్రామాన్ని కలెక్టర్ పరిశీలించారు. గత కొద్ది రోజుల్లో కురుస్తున్న వర్షాల వల్ల వాతావరణంలో జరుగుతున్న మార్పులతో నాలుగు రోజుల వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షా సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగి పొర్లి చెరువులు, కుంటలు నిండుకుండలాగా ఉన్న సందర్భంగా పిల్లలు, యువత ఎవరు కూడా చెరువుల వైపు వెళ్ళ కూడదని కోరారు. వాగులు చెరువుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉన్నందున అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా కరెంటు స్తాంభాల దగ్గరకు ఎవరు వెళ్ళకూడదని అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మురికి కాలువను పరిశీలించి, సానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డ్రెయినేజీ వ్యవస్థ క్లీన్‌గా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## అన్ని వర్గాలు హర్షించదగ్గ బడ్జెట్ డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

అసెంబ్లీలో మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు హర్షించదగ్గట్టు ఉందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తున్నాడని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించారని అన్నారు. దళిత గిరిజనులకు కూడా అభ్యున్నతికి పాటుపడే విధంగా రూపొందించారని, వ్యవసాయానికి రైతును రాజు చేయాలనే విధంగా బడ్జెట్ కేటాయించారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లుకు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో అబ్దుల్ హఫీజ్, పొట్ట ప్రేమ్, కంభ సురేష్, ఇల్లెందుల రాజు, షేక్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## మహాలక్ష్మి అమ్మవారికి ‘జువ్వాడి’ సోదరుల ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో మహాలక్ష్మి బోనాల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి పట్టణంలో మహాలక్ష్మి ఆలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు శుక్రవారం వేర్వేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాపూర్‌లో నర్సింగరావు మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం, పూదరి నర్సా గౌడ్, జెట్టి లక్ష్మణ్, మహే ందర్, జంగ స్వామి, నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**- గంజాయి, డ్రగ్, మత్తు పదార్థాలకు బానిస కావద్దు**

**- సిఐ ఆర్.కృష్ణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ అన్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ డ్రగ్స్ అవెర్నేస్ ప్రోగాంలో భాగంగా ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, మాదక ద్రవ్యాలకు, సిగరేట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని, వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవద్దని, అంతేగాకుండా విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మిన, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరూ తమవ ంతుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ మల్లేష్, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

## తపాలాశాఖ సేవాలను ఉపయోగించుకోవాలి

### -సిరిసిల్ల సబ్ ఇన్స్పెక్టర్ వేణు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

తపాల శాఖ అధ్వర్యంలో అందజేస్తున్న వివిధ రకాల పథకాలను సేవాలను ప్రజలందరు వినియోగించుకోవాలని సిరిసిల్ల సబ్ ఇన్స్పెక్టర్ వేణు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో



తపాలాశాఖ పథకాలను సబ్ ఇన్స్పెక్టర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తపాల శాఖ అందిస్తున్న వివిధ రకాల పథకాలపై అవగాహన కల్గియుండాలని అన్నారు.ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవాల అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుండే పొదుపు అలవాటు చేసుకోవడంతో భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.వివిధ రకాల పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. లైఫ్ ఇన్సురెన్స్ వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్ నెస్ లేని పాఠశాలల బస్సులపై చర్యలు తీసుకోవాలి

### ఏబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాఠశాలలకు ఫిట్ నెస్ లేని బస్సుల నడుపుతూ విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడుతున్నారని ఏబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ ఆరోపించారు.ఫిట్ నెస్ లేని పాఠశాల



బస్సులపై చర్యలు తీసుకోవాలని డిటివో లక్ష్మణ్‌కు రంజిత్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ బస్సులు ఫిట్ నెస్ లేకపోవడం వల్ల ప్రమాదాలు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో గతంలో అనేక ప్రమాదాలు జరిగాయి అని అన్నారు. ఎల్లారెడ్డిపేటలోని చైతన్య పాఠశాల బస్సు అజాగ్రత్తంగా నడపడం జరిగిందని ఆర్టిసి బస్సు డ్రైవర్ చాకచక్యంగా నడపడంతో ప్రమాదం త్రుటిలో తప్పిందని అన్నారు. పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి అధ్వర్యంలో రజితోత్సవ కార్గిల్ విజయ్ దివాస్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

పట్టణంలోని కార్గిలేక్ వద్ద బిజేపి అధ్వర్యంలో రజితోత్సవ కార్గిల్ విజయ్ దివాస్‌ను నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్గిల్ లేక్‌లోని కార్గిల్ యుద్ధ ట్యాంక్ వద్ద జాతీయ జెండా అవిష్కరించి అనంతరం మాజి సైనికులను శాలువతో ఘనంగా సత్కరించారు. కార్గిల్ అమరవీరులకు ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్,మాజి మున్సిపల్ ఛైర్పర్సన్ అడెపు రవీందర్, వంగ అనిల్, రవి, వెంకటేశ్వర్లు అనంద్, బాబు గుడ్డ సురేష్, విష్ణు, వేణు, సాయిరాం, శ్రీనివాస్, నరహరి, నవీన్ యాదవ్, రేవంత్, రాజు, రాజలింగం, ప్రకాష్, బాలసాని అనిల్, భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## వాణినికేతన్ విద్యార్థులచే బోనాలు, పోతరాజుల ఊరేగింపు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఇల్లంతకుంట మండలంలోని వాణినికేతన్ పాఠశాల విద్యార్థులు పోచమ్మ బోనాల ప్రదర్శన, ఊరేగింపు శుక్రవారం నిర్వహించారు. పాఠశాల నుంచి విద్యార్థులు నెత్తిన బోనాలు ఎత్తుకొని బయలుదేరగా, ముందున పోతరాజు



వేషాలు వేసిన విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేస్తూ ఊరేగింపు చేశారు. బస్టాండ్ ఆవరణలో అమ్మవారుకు సంబంధించిన పాటలపై విద్యార్థులు వేషాధారణలతో నృత్యాలు చేశారు. అనంతరం గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయం వద్దకు వెళ్లి నైవేద్యం సమర్పించి, తిరిగి పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ తూము కుంట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఆషాడ మాసంలో బోనాలు తీసే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్యాలలో కార్గిల్ విజయ్ దివాస్

### - అమర జవాన్‌లకు నివాళులు

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో 25వ కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని స్వామి వివేక నందా సేవా సమితి, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ యుద్ధ వీరులకు, అమరులైన సైనికులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సాయుధ దళాల అజేయమైన ఆత్మ, పరాక్రమాన్ని గౌరవించడానికి భారత దేశ చరిత్రలో లిఖించబడిన రోజు కార్గిల్ యుద్ధంలో విజయం భారత సైన్యం ధైర్యసాహసాలకు, తిరుగులే జాతీయ కర్తవ్యానికి నిదర్శనమని అన్నారు. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై భారత సైన్యం సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారత దేశం ప్రతి సంవత్సరం జులై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివాస్‌ను జరుపుకుంటుందని అన్నారు. భారత జాతి గౌరవం కోసం పోరాడిన వీరులను స్మరించుకుంటూ అమరులైన 527 మంది సైనికులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాటి సుధాకర్, లోకోజి సతీష్, గొల్లపల్లి సాయికృష్ణ, జాల గంగాధర్, కొట్టే రాజు, ఎలమల లక్ష్మణ్, కొట్టె రాహుల్, ఉప్పుల మణికంఠ, వెంకటేష్, లక్క సాయి, కొట్టే వంశీ తదితరులున్నారు.






## రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రి సూపరిండిండెంట్ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చక్రవర్తి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రి సూపరిండిండెంట్‌గా డాక్టర్ చక్రవర్తి



బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు.జిల్లా వైద్యకళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినారయణ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి సూపరిండిండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ని మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాం అందజేశారు.

## ఘనంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్‌రావు జన్మదిన వేడుకలు

### - కార్యకర్తలకు అండగా ఉంటా: బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్‌రావు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి ఆధ్వర్యంలో శ్రీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి పార్టీ



శ్రేణులు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ శ్రీధర్ రావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి రాజకీయంగా మరింత ఎదగాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఇటికల రాజు, ఇటికాల మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి కాశీ చరణ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు వినయ్, సోషల్ మీడియా కన్నె అరుణ్, మోర శ్రీనివాస్ వెంకన్న, క్యాతం నిఖిల్, నాగుల శ్రీనివాస్, అరవింద్, దినేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## మహాలక్ష్మి అమ్మవారి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహాలక్ష్మి అమ్మవారి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మహిళలు ఒడి బియ్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు మంగళ హారతులు, నైవేద్యం సమర్పించి, పాడి పంటలు, పిల్లా పాపలు చల్లగా ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రాపెల్లి దేవతం, ప్రధాన కార్యదర్శి వనం రమేష్, ఉపాధ్యక్షులు శ్రీరాం సుదర్శన్, గోషికె దేవదాస్, యూత్ ప్రెసిడెంట్ సుంకి భాస్కర్ తదితరులున్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి..?

### - పాఠశాలలో మృతి చెందలేదని ప్రిన్సిపాల్..

### పాఠశాలలో మృతి చెందాడని విద్యార్థి బంధువుల ఆవేదన.!

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**

మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మెట్‌పల్లి పట్టణంలోని ఆరపేటకు చెందిన రాజారపు గణాధిత్య (13) అనే విద్యార్థి శుక్రవారం తెల్లవారు జామున అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం.. పెద్దాపూర్ గురుకుల పాఠశాల హాస్టల్‌లో ఉన్న గణాధిత్యకు శుక్రవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో మూర్ఛ పోగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాల్సిన పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వహించి తల్లితండ్రులకు ఫోన్ చేసి తీసుకెళ్ళమని చెప్పడం జరిగిందని, వెంటనే తండ్రి మహేష్ పాఠశాలకు చేరుకొని గణాధిత్య చికిత్స నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళగా.. వైద్యులు విద్యార్థిని పరీక్షించి మృతి చెందాడని తెలిపారు. కాగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అత్యవసర ప్రథమ చికిత్స అందించడానికి ఉన్న వైద్య సిబ్బంది ఇటీవలే బదిలీ అవడంతో.. అందుబాటులో ఎవరు లేరు. పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ళకుండా తల్లితండ్రులకు సమాచారం ఇవ్వడంతో తమ కొడుకు ప్రాణాలు పోయాయని తల్లిదండ్రులు రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి చెందాడని, విద్యార్థి బంధువులు ఆరోపించారు. కోరుట్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని.. కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు తీసుకుని, విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తమ ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.



ప్రిన్సిపల్ వివరణ.. పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా.. గణాధిత్య అనే 8వ తరగతి విద్యార్థి కాళ్లు చేతులు వంకర పోతున్నాయని హాస్టల్‌లో విధుల్లో ఉన్న ఉపాధ్యాయుడు నాకు సమాచారం ఇవ్వగా.. నేను వెంటనే హాస్టల్‌కు చేరుకుని హాస్టల్‌కు దగ్గరలోనే గల ఆరపేటలో తల్లిదండ్రులు ఉన్నారన్న ఉద్దేశ్యంతో వెంటనే తల్లిదండ్రులకు ఫోన్ చేయగా.. వాళ్ళు విద్యార్థిని తీసుకెళ్ళారు అని హాస్టల్‌లో మృతి చెందలేదని అన్నారు.

మరో ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రిలో చేరిక.. పెద్దాపూర్ గురుకుల పాఠశాలకు చెందిన మరో ఇద్దరు హర్షవర్ధన్, గణేష్ అనే విద్యార్థులు ఏదో పురుగు కుట్టిందని భయపడి మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికిలో జాయిన్ అయ్యారు. హర్షవర్ధన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గణేష్‌ను మరో ఆసుపత్రికి తీసుకెళ్ళారు.

# ఏముఖం పెట్టుకొని ప్రాజెక్టులు సందర్శిస్తున్నారు

### -సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కేటీ రామారావు బృందం ప్రాజెక్టుల సందర్శన దొంగనే దొంగా దొంగా అని అరచినట్టుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లక్షల కోట్ల ప్రజాధనం వృధా చేసి నీటి నిల్వకు ఆస్కారం లేకుండా చేసి ఏముఖం పెట్టుకొని ప్రాజెక్టులు సందర్శిస్తున్నారని అన్నారు. బండెడు ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు వెళ్లినట్టు కెటి రామారావు ప్రాజెక్టుల సందర్శన ఉందని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీలోతండ్రి కొడుకులు మాత్రమే మిగులుతారని, ఎమ్మెల్యేలంతా ఇతర పార్టీలకు వెళ్ళడం ఖాయం అని నరేందర్ రెడ్డి అన్నారు. చిత్తుశుద్ధితో పని చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు చూస్తూ ఊరుకోరని, తరమి కొడతారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజొద్దిన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్, అబ్దుల్ రహెమాన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పోరొండ రమేష్, విద్యాసాగర్, మెతుకు కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల సంబురాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ పట్టణంలోని 11వ డివజన్ కట్టరాంపూర్‌లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వేసిన పోతరాజుల వేషాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల నుండి అంబేద్కర్ స్టేడియం వరకు విద్యార్థినిల నృత్య ప్రదర్శనతో ఒక ర్యాలీ వెళ్లి, కోతిరాంపూర్‌లోని పోచమ్మ దేవాలయంలో బోనాలు, మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. ఇటువంటి వేడుకల ద్వారా పిల్లల్లోని సృజనాత్మకత కళా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సతీమణి గున్నాల అర్చన, డైరెక్టర్లు దశరథం, శివ కుమార్‌లు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భగవతిలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని భగవతి పాఠవాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల యజమాన్యం



బి.రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ మోనికా రాయ్ ఆధ్వర్యంలో కార్గిల్ వార్‌లో వీర మరణం పొందిన సైనికులు, దేశ రక్షణలో ప్రాణాలొడ్డిన ఎంతో మంది సైనులకు తమ ఘనమైన నివాళులను అర్పిస్తూ కార్యక్రమాన్ని నిరవ్హఇంచారు. విద్యార్థులు తమ గీతాలాపనతో అలరింపజేయగా, భారత సైనిక వ్యవస్థ, వారు మన దేశాన్ని రక్షించే విధానాలను గురించి చక్కగా వివరించారు. పదవ తరగతి విద్యార్థులు సైనికుల గురించి తెలియజేస్తూ చేసిన నృత్యగానంతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సతీష్, శరత్ చంద్, మహేష్ తదితరులు నిర్వహించారు.

## పారమితలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివాస్‌ను పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ టిఎస్‌వి రమణ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో




విద్యార్థులు చక్కటి దేశభక్తి నృత్యాలు, గీతాలు ఆలపించి కార్గిల్ యుద్ధ అమర వీరులకు నివాళులు అర్పించారు. పాఠశాల సిబ్బంది ముఖ్యఅతిథి, రిటైర్డ్ నేవీ అధికారి టీఎస్‌వి రమణని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశన, వియుఎం ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టాటా ఏఐఏ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ నగరంలో టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీ తీయడం జరిగింది. ర్యాలీ అనంతరం మాజీ, సెలవుల్లో ఉన్న సైనికులను ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా డిఓఏ సాయినాథ్ మాట్లాడుతూ.. మాజీ సైనికులతో పాటు ఈ ర్యాలీలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని, వారిని సత్కరించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డిమ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మాజీ సైనికులకు, టాటా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు సాగర్, రాజిరెడ్డి, మనోహర్‌రావు, సంపత్ రావు, పరంధామయ్య, డివి రెడ్డి, రాజ్‌కుమార్, రవీందర్ రెడ్డి, మోహన్, ఠాకూర్, సుధీర్ సింగ్, అనిల్, నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు బాగుంటుంది



**- మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి**

**- శుక్రవారం సభను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, వారు బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం రామడుగు మండలం వెదిర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సభను మహిళలంతా వినియోగించుకోవాలని, ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గర్భిణీలు, మహిళలు ఆరోగ్య సమస్యలతో పాటు ఇతర సమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు. కష్ట సుఖాలను ఒకరికొకరు చెప్పుకునే అవకాశం ఉందని, దీంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం సభకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్యులు, మిగతా సిబ్బంది అందరూ హాజరవుతారని చెప్పారు. మహిళలు ప్రతిరోజు పోషకాహారాన్ని తీసుకోవాలని, ప్రతినెలకు ఒకసారి ప్రభుత్వాసుపత్రులకు వెళ్లి చెక్ ఆప్ చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా ఉండవద్దని, మహిళలు బాగుంటేనే ఆ ఇల్లు చక్కగా ఉంటుందని పేర్కొన్నారు.

**మహిళలకు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలి...** ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాల్లో మహిళలందరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని, మహిళలందరూ కవర్ అయ్యేలా చూడాలని సూచించారు. బీపీ, షుగర్, థైరాయిడ్, హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలలతోపాటు అవసరమైన స్కానింగ్‌లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వీటిని ఉచితంగానే చేస్తారని చెప్పారు. అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వాసుపత్రిల్లో అన్ని రాకల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని, వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. హిమోగ్లోబిన్ పెరిగేందుకు మంచి పోషకాహారం తీసుకోవాలని మహిళలకు సూచించారు. ప్రతి విషయంపై ఎక్కువగా ఆలోచిసేప్త లేనిపోని ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డిఒ శ్రీధర్, బీసీడీవో అనిల్ ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, తహసిల్దార్ భాస్కర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జన రంజక బడ్జెట్‌తో బీఆర్ఎస్ మైండ్ బ్లాక్

**- వెలిచాల రాజేందర్‌రావు**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జన రంజకమైన బడ్జెట్ ప్రవేశపెట్టడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మైండ్ బ్లాంక్ అయిందని కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. శుక్రవారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన రంజకమైన బడ్జెట్ ప్రవేశపెట్టడంతో బీఆర్ఎస్ నాయకులకు నూకలు చేలాయలని పేర్కొన్నారు. ప్రజల్లో ఉనికిని చాటు కునేందుకే మాజీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాజెక్టుల బాట పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని మండిపడ్డారు. అందరికంటే ముందు ప్రాజెక్టుల నిర్మాణం మీరే కనిపెట్టినట్లు బిల్డప్ ఇవ్వడం మానుకోవాలని సూచించారు. మొదట ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, కానంరగెస్‌ను చూసే కేసీఆర్ పాఠాలు నేర్చుకున్నారని పేర్కొన్నారు.

## నేడు కరీంనగర్‌కు బండి సంజయ్ రాక

**- రేపు హైదరాబాద్‌కు పయనం**

**- వివిధ ప్రాంతాల్లోని బోనాల ఉత్సవాల్లో పాల్గొననున్న బండి సంజయ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం ఉదయం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 10 గంటలకు కరీంనగర్‌లో మీడియా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం చొప్పదండి నియోజకవరగనంలోని చర్లపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవంతోపాటు, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి పొద్దుపోయే వరకు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కార్యాకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో బోనాల పండుగ సందర్భంగా పాతబస్తీలోని పలు ఆలయాలను సందర్శిస్తారు. తొలుత పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుంటారు. అక్కడి నుండి వివిధ ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించడంతోపాటు బోనాల ఉత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా తిరిడి ఢిల్లీ పయనమవుతారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా కార్గిల్ విజయ్‌దివాస్ ఉత్సవాలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో శుక్రవారం కార్గిల్ విజయ్‌దివాస్ ఉత్సవాలను ఘనంగా నిర్వమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, అమరవీరుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన త్యాగలను, సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన దేశం సైనికులచే అన్ని దిక్కులలో, రంగాలలో రక్షింపబడుతున్నాయని, దేశ అభివృద్ధికి వారు పునాదులని తెలిపారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా విద్యార్థులు అమరుల త్యాగాలను స్మరిస్తూ, దేశభక్తిని నృత్యాలతో, దేశబక్తి గేయాలతో, నాటికలతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్విన్‌ట్రీలో ఈట్ గ్రీన్ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ఈట్ గ్రీన్ పేరిట విద్యార్థులలో కూరగాయల పట్ల, పోషక విలువల పట్ల అవగాహన కల్పించడానికై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల చైర్‌పర్సన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రీన్ రంగులో ఉన్నటువంటి కూరగాయలన్నింటిని చూపిస్తూ వాటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, తినకపోవడం వల్ల సంభవించే నష్టాల గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. పాఠశాల ఆవరణం అంతా కూడా ఆకుపచ్చ రంగుతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ టొ.జాయిన్ కోఆర్డినేటర్లు సరోజ, దీపిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పారమితలో ఘనంగా బోనాలు, కార్గిల్ విజయదివాస్ వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఆషాడ మాస భోనోత్సవాలు, కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు, కరీంనగర్ 9 బెటాలియన్ ఆఫీసర్ సుబేదార్ ధర్వ్ కుమార్, నాయక్ పి.వెంకటేశ్వర రావు ముఖ్యఅతిధులుగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల శ్రేయోభిలాషులు, పోషకులు సైతం స్వయంగా బోనాలు ఎత్తుకుని పులివేశాలు, పోతురాజుల వేషాలు ధరించి డప్పు సప్పుల్ల కొలహాలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించిన వైనం అంబరాన్నంటింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చెప్పిన అమ్మవారి భవిష్యవాణి స్వయంగా అమ్మవారు పారమిత పాఠశాలకు వచ్చి ఆశీర్వదించిన ఆశీర్వచనాలు వీనులవిందుగా అందరినీ ఆశ్చర్యచకితులను చేసింది. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా విద్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మిత్రులకు పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, టిఎస్‌వి రమణ, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కేటీఆర్ కాళేశ్వరం సందర్శనలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

మొదటి పేజి తరువాయి...

కాళేశ్వరం సందర్శనలో భాగంగా ఎన్టీపీసీ గెస్ట్‌హౌస్‌కు వచ్చిన కెటిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం శుక్రవారం కాళేశ్వరం సందర్శనలో పాల్గొన్నారు. స్థానిక గోదావరి బ్రిడ్జీ నుంచి గోదావరి నదిలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం కాళేశ్వరం సందర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ కుట్రలకు గోదావరి ప్రస్తుతం నిండు కుండలా మారడమే నిదర్శమని, ఎన్ని కుట్రలు చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్ చారిత్రాత్మకమని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పడవల పోటీలు నిర్వహించామనిగుర్తు చేశారు.



# జనరంజక బడ్జెట్‌పై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సిగ్గుచేటు

## టిపిసిసి ఎస్సిసెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్‌లో రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాటకు కట్టుబడి కాం గ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సబ్బండ వర్గాలకు మేలు జరిగే విధంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను, ప్రవేశపెట్టిన జనరంజక బడ్జెట్‌పై ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నేతలు అవగాహన లేకుండా విమర్శలు చేయడం సిగ్గుచేటని టిపిసిసి ఎస్సి సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ విలేకరుల సమావేశంలో ప్రతిపక్ష నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.



ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా కాం గ్రెస్ ప్రభుత్వం, ప్రజా ఆమోద బడ్జెట్‌ను 2లక్షల 92వేల 159కోట్లతో డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ యావత్తు భారతదేశానికి దిక్సూచిగా నిలిచిందని, రైతులను రాజులను చేయడమే.. లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయకోణంలో అన్ని వర్గాల ప్రజల మేలుకోరి, డిక్లరేషన్‌లో ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని రమేష్ సమావేశంలో వెల్లడ ించారు. రాష్ట్ర బడ్జెట్‌ను సిం హాభాగంలో అన్ని వర్గాల ప్రజలకు అందించేందుకు నిధుల కేటాయింపు అభినందనీయమన్నారు. వ్యవసాయ రంగానికి 72వేల 650కోట్లు కేటాయించడం పట్ల రైతుల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిలువెత్తు నిదర్శనమని, చరిత్రలో ఈ బడ్జెట్ నిలిచిపోతుందన్నారు. ప్రతి రంగానికి పెద్దపీట వేస్తు నిధులు కేటాయించడం చారిత్రక నిర్ణయం అన్నారు. నిరుపేద, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి దృష్టిలో పెట్టుకుని ప్రతి రంగానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బడ్జెట్ అంటే.. అంకెల గారడీ చేసి చూపించేవారని, 10సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి దోచుకుతిన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు బడ్జెట్‌పై మాట్లాడడం సిగ్గుచేటని దొంత రమేష్ తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 6లక్షల 71వేల కోట్ల రూపాయల అప్పులు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిర్వర్యం చేసి, ప్రజల ముందు తలదించుకున్న బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌పై విమర్శలు చేయడం వారికి ఆత్మహత్య సాదృశ్యమే అవుతుందని దొంత రమేష్ ఎద్దేవ చేసారు. బిజెపి పార్టీకి 8మంది ఎంపిలు అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకువచ్చిన దాఖ లాలు లేవని ఇది సిగ్గుచేటు అంశం అని ఆయన దు య్యబట్టారు. కాంగ్రెస్ ప్ర భుత్వం ప్రవేశపెట్టిన ప్రజాబడ్జెట్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని, తప్పుడు కూతలు మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం, కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడాలని దొంత రమేష్ ప్రతిపక్షాలకు హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సందమల్ల బాబు, బత్తిని రవీందర్‌గౌడ్, దుబాసి బాబు, ముక్క రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి సిఎం రేవంత్ రెడ్డి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బాబు పిలుపు మేరకు వేములవాడ పట్టణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్‌సి మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్‌సిఎస్‌డిఎఫ్ ను 36,750 నుండి 33,150 కోట్లకు 2024 బడ్జెట్ లో కాంగ్రెస్ ఎస్‌సిఎస్‌డిఎఫ్ నుండి 3500 కోట్లను తగ్గించింది. కేంద్ర ప్రభుత్వం పై నరేంద్ర మోడీ పై ఈ రాజ్యాంగాన్ని మారుస్తాడని, రిజర్వేషన్లు తొలగిస్తాడని విషం చిమ్మిన ఈ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి నేడు దళితులను మోసం చేశాడని, ఏకంగా 3500 కోట్లు రూపాయలను మా దళితులకు కేటాయించాల్సిన నిధులకు కోత పెట్టాడని, దళితుల పట్ల ఎస్‌సి మోర్చా తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అంబేద్కర్ అభయ హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు ప్రతి కుటుంబానికి ఇస్తానని మాట ఇచ్చి తప్పిన సిఎం రేవంత్ రెడ్డి నేడు బడ్జెట్ లో కూడా కోత పెట్టడం ద్వారా నేడు బడ్జెట్ లో కూడా కోత పెట్టడం ద్వారా దళితుల ఆగ్రహానికి లోను కాక తప్పదని



అన్నారు. వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని ఎస్‌సి మోర్చా పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, బిళ్ళ కృష్ణ, నామాల శేఖర్, సగ్గు రాహుల్, అన్నం నర్సయ్య, నేరెళ్ళ కిరణ్, మోక్షిత్, ఏదుల అశోక్, అన్నారం శివ, కోరెపు వెంకటేష్, శివ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబద్ధాల పుట్టగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అబద్దాల పుట్టగా ఉందని మల్యాల మండలం బిజెపి నాయకులు విమర్శించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.... ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనడంతో పాటు పలు సందర్భాల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ లో ప్రజలకు నిరాశే మిగిల్చారని, పెన్షన్ దారులకు నెలకు రూ. 4000, ప్రతి మండలానికో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, 18 ఏండ్లు నిండిన బాలికలకు ఉచితంగా స్కూటీ, 5 లక్షల భరోసా కార్డు వంటి ప్రతిపాదన లు, బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని వారు ఆరోపించారు. అంతేకాకుండా రాష్ట్ర ఆదాయానికి కేటాయింపులకు ఖర్చులకు పొంతన లేకుండా బడ్జెట్ రూపిందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, నాయకులు నులుకొండ సురేష్, బిజెవైఎం అధ్యక్షులు పిల్లి రాజశేఖర్, బాబు, రాకేష్ పాల్గొన్నారు.

# పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నుల పంపిణీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా శుక్రవారం జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 46 మంది విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూతతో పాటు సామాజిక కార్యక్రమాలు పిఎంకె ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజీత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, గిరవేన గణేష్ యాదవ్, తాటిగంటి వీరస్వామి, గొడుగు రమేష్ యాదవ్, కడవెరుగు సంపత్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు దెబ్బట రవీందర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# మొలంగూర్ ఇండియన్ బ్యాంక్ లో రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన

శంకరపట్నం, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని బ్యాంకులు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన మొలంగూర్ ఇండియన్ బ్యాంక్ లో రైతులకు రుణమాఫీ కాలేదని శుక్రవారం బ్యాంక్ మేనేజర్ ను రైతులు నిలదీశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... మండలంలోని వివిధ బ్యాంక్ లలో అర్హులైన రైతుల రుణమాఫీ లిస్టు అందించారు. ఇండియన్ బ్యాంక్ లో మాత్రం మేనేజర్ తప్పిదం వల్లనే రైతులకు రుణమాఫీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులకు రుణమాఫీ చేయకుంటే ధర్నా చేపడతామని డిమాండ్ చేశారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ... అర్హులైన రైతులకు సెకండ్ లిస్టులో రుణమాఫీ లిస్టు పంపిస్తామని హామీ ఇచ్చారు. రైతులు అంతటితో ఆగక జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు.

# కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా యువ ఫౌండేషన్ ఘన నివాళి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణానికి చెందిన యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో 1999 జూలై 26 న సాధించిన విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివాస్ జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యుద్ధంలో మరణించిన వీర సైనికులకు నివాళిగా కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.... ప్రజలకు ఆర్మీ గొప్పతనం, వారి ప్రాణ త్యాగం గురించి తెలిసేలా చేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దేశ సేవ కోసం యువత ఆర్మీ, పోలీస్‌లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నివీర్, స్టాఫ్ కమిషన్ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు, మార్నింగ్ క్రికెట్ క్లబ్ సభ్యులు, సాయి నగర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలయ ఉద్యోగుల బదిలీలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరిన మనోహార్ రెడ్డి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలు వెంటనే నిలిపివేయాలని బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహార్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆలయంలోని ఉద్యోగులు ఇక్కడ పనిచేస్తూ స్థానికంగా స్థిరపడి వారి పిల్లలను చదివిస్తున్నారు. ఇప్పుడు మధ్యంతరంగా బదిలీలు చేపట్టడం వలన ఉద్యోగులు, వారి కుటుంబీకులు చాలా ఇబ్బందులకు గురవుతారని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని బదిలీలు వెంటనే నిలిపివేయాలని అన్నారు. ఆలయ ఉద్యోగులకు చెల్లించే వేతనాలు సైతం ఆలయ హుండీ ఆదాయంతోనే చెల్లిస్తున్నారని, ప్రభుత్వ పరంగా ఆలయ ఉద్యోగులకు కల్పించాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించి బదిలీలు వెంటనే నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.




పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ


## తెలంగాణపై మోడీ చిన్న చూపు

### - రాష్ట్రంలో కాంగ్రెస్ సంక్షేమ, అభివృద్ధి బడ్జెట్

### - రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్, కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్, తాడూరి పుష్పకల శ్రీమాన్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణపై మోడీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని విమర్శించారు. తెలంగాణకు కేంద్రం బడ్జెట్‌లో ఏం కేటాయించారో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో రేవంత్ సర్కారు ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశ పెట్టిందని కితాబిచ్చారు. వ్యవసాయ రంగానికి 72వేల కోట్లు కేటాయించడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం హర్షణీయమని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ఘన కాంగ్రెస్ సర్కార్‌కే దక్కిందని అన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసేలా ఉన్న అభివృద్ధి, సంక్షేమ బడ్జెట్ చూసి తట్టుకోలేని భారాసా నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా, భారాసా పార్టీలకు రాష్ట్రంలో నూకలు చెల్లినట్లేనని జోస్యం చెప్పారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, బండారి సునీల్ గౌడ్, కొండి సతీష్, భీమోజు సురేందర్, యాట సంగీత్ రెడ్డి తదితరులున్నారు.




## తెలంగాణ బడ్జెట్ ప్రజల బడ్జెట్ కాదు...

### కేవలం కాంగ్రెస్ నాయకులు బడ్జెట్ మాత్రమే

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ బడ్జెట్ ప్రజల బడ్జెట్ కాదు... కేవలం కాంగ్రెస్ నాయకులు బడ్జెట్ మాత్రమేనని బిజెపి నాయకులు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ విషయంలో పెద్దపల్లికి అన్యాయం జరిగిందని పెద్దపల్లి బిజెపి పట్టణ శాఖ, మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కమాన్ చౌరస్తా వద్ద నిరసన తెలిపి, సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్న బస్సు డిపో గురించి తెలంగాణ బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవడం, వర్షాకాలం మొదలై సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న, వాటి నివారణపై అసలు ప్రస్తావన చేయలేదని, అలాగే అసెంబ్లీ ఎన్నికల సమయంలో వారి మేనిఫెస్టోలో చెప్పినట్లు ఆరు గ్యారెంటీలు, నిరుద్యోగ భృతి, చేయూత, పెన్షన్ల పెంపు, బాలికలకు స్కూటీలు, కల్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం ప్రస్తావన లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, పోల్సాని సంపత్ రావు, కౌన్సిలర్ మహంత, ఎర్రోళ్ల శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, గుడ్ల సతీష్, పిట్ట వినయ్, ఉమేష్, కుక్క వంశీ, గాధాసి సతీష్, శ్రీధర్, కుమార్, సోడాబాబు, పోగుల రాజు, ఉదయ్, వేణు, మహేష్ తదితరులున్నారు.



## ఓసిపి 3 బ్లాస్టింగ్‌లు, వర్షాల బీభత్సంతో దళిత నిరుపేద మహిళ ఇంటి గోడ నేలమట్టం

### - శనిగరపు ఎల్లమ్మ కుటుంబాన్ని సింగరేణి, ప్రభుత్వం ఆదుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని విఠల్‌నగర్ మీ సేవ ముందుగా నిరుపేద దళిత కుటుంబం నివసిస్తున్న తరుణంలో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు శనిగరపు ఎల్లమ్మ ఉంటున్న ఇల్లు ప్రధాన ద్వారం గోడ కూలిపోవడం బాధాకరమైన విషయమని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కుటుంబాన్ని పరామర్శించి, కూలిపోయిన ఇంటి గోడను పర్యవేక్షించారు. ఓసిపి 3 బ్లాస్టింగ్‌ల వల్ల అనేక రకాలుగా నిరుపేదలు వేసుకున్నటువంటి చిన్నా చితక ఇండ్లు, గుడిసెలు భారీ బీటలు పడటంతోపాటు ఒక వైపు పది రోజుల నుంచి ఏకధాటిగా వర్ష బీభత్సం సృష్టిస్తున్న తరుణంలో నేడు శనిగరపు ఎల్లమ్మ ఇంటి గోడ నేలమట్టం కావడంతో అదృష్టం కొద్ది ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అన్నారు. వెంటనే సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం శనిగరపు ఎల్లమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఆ నిరుపేద కుటుంబానికి సింగరేణి క్వార్టర్ లేదా, డబుల్ బెడ్ రూం ఇల్లు కేటాయించాలని అన్నారు. అదేవిధంగా ఇంకోవైపు గద్దల లింగమూర్తి ఇల్లు కూడా పూర్తిగా నేల మట్టం కావడంతో నిరుపేద కుటుంబమైన లింగమూర్తి ఇల్లు లేక అనేక రకాలుగా పిల్లలతో ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, వారికి కూడా ప్రభుత్వం, సింగరేణియాజమాన్యం న్యాయం చేయాలని కోరారు.



## చేతి గుర్తును నమ్మి ఓటేసినందుకు రామగుండంకు మొండి చెయ్యి

### - బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.

చేతి గుర్తును నమ్మి ఓటేసినందుకు రాష్ట్ర బడ్జెట్‌లో రామగుండంకు మొండి చెయ్యి చూపించారని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. పెద్దపల్లి జిల్లా గురించి గానీ, ప్రభుత్వానికి అత్యధికర ఆదాయం ఇచ్చే రామగుండం ప్రాంతం గురించి కానీ బడ్జెట్‌లో ఒక్క మాట కానీ, ఒక్క హామీని కానీ రాలేదని అన్నారు. సింగరేణి ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ట్యాక్స్ రియంబర్స్‌మెంట్, రామగుండం పారిశ్రామిక ప్రాంతం అవ్వడానికి బీజం అయిన జెన్‌కో సంస్థకు రూ.10కోట్లు కేటాయిస్తే మరో 5 నుంచి 10 ఏళ్ల ఉత్పత్తి సాగించవచ్చని నిపుణులు



చెబుతున్న ప్రభుత్వం వద్ద 10 కోట్లు కరువయ్యాయా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కొత్త విద్యుత్ సంస్థ నిర్మిస్తున్నామని పదే పదే చెబుతూ ప్రజలను మభ్య పెడుతూనే ఉన్నాడని, కానీ బడ్జెట్‌లో ఈయన వాదానికి విలువే లేదని తేటతెల్లం అయ్యిందని విమర్శించారు. గోదావరి నదికి కరకట్ట, అంతర్గాం-మంచిర్యాల బ్రిడ్జ్ నిర్మాణం, రామగుండం రుడాగా మార్పు ఇలా అన్ని విషయాల్లో రామగుండంకు మొండి చెయ్యి చూపించారని అన్నారు.

## 156 మంది అభ్యర్థులు డీఎస్సీ పరీక్షకు హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో శుక్రవారం డీఎస్సీ పరీక్షకు 156 మంది అభ్యర్థులు హాజరయ్యారని, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, శుక్రవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఈఓ తెలిపారు.

## సింగరేణి ఆర్జీ 2 జిఎంకు ఐఎన్‌టియుసి నేతల వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎంకు కార్మికుల సమస్యలపై ఐఎన్‌టియుసి ఆర్జీ 2 ఏరియా ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. గ్రేడర్ సెక్షన్‌లో వాష్ రూమ్‌లు, వాటర్ కనెక్షన్, ఎలక్ట్రికల్ కనెక్షన్ కోసం 15ఎ సాకెట్స్ ఫెడస్టల్ ఫ్యాన్స్, ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేయాలని, డోజర్ సెక్షన్‌లో దుమ్ము, ధూళి నివారణకు వాటర్ స్ప్రింక్లింగ్ చేపట్టాలని, బేస్‌వర్క్‌షాప్‌లో టోటల్ సెక్షన్‌లో ఇటీవ ఏర్పాటు చేయాలని, బేస్ వర్క్‌షాప్‌లో రిటైర్మెంట్ కార్మికులకు సన్మానం చేయడానికి వేదిక ఏర్పాటు చేయాలని, గ్రేడర్లలో ఏసీలు పని చేయడం లేదని, వెంటనే మరమ్మత్తులు చేయించాలని బేస్ వర్క్ షాప్‌లో పర్మినెంట్ ఫోర్‌మెన్స్‌ని నియమించాలని, అన్ని సెక్షన్లలో ఫోర్‌మెన్స్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సుల్తానాబాద్ ఎంపీఓగా సమ్మిరెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ ఎంపిఓగా సమ్మిరెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు



చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీఓ ఫయాజ్ అలీ, పంచాయతీ రాజ్ ఏఈ సతీష్ చొప్పదండికి బదిలీపై వెళ్లగా, వారి స్థానంలో అంతర్గాం మండలం నుంచి ఎంపిఓగా సమ్మిరెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈగా సచిన్ సుల్తానాబాద్‌కు రాగా బాధ్యతలు చేపట్టారు. ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు, మండల పరిషత్ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు నగదు మెమోంటో అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన అంజన్న, సాయి గణేష్, హరిణి, అక్షిత, నవ్యలకు 10వేల నగదుతోపాటు జ్ఞాపికలను కుటుంబ సభ్యులు మాదరబోయిన రాజేంద్ర ప్రసాద్ సరోజిని దేవీల కుమారుడు శశి జ్ఞాపకార్థం కుమారులు సునీల్, కిషోర్ అందజేశారు. గత రెండేళ్లుగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తమ పూర్వ విద్యార్థులను చూస్తుంటే తమకు చాలా గర్వంగా ఉందని ప్రధానోపాధ్యాయురాలు శారద ఆనందం వ్యక్తం చేశారు. ఇదే పాఠశాలలో చదివి జూనియర్ లెక్చరర్స్‌గా ఉద్యోగం పొందిన కుర్ర శ్రీధర్‌ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, గంగాధర్, ప్రభాకర్ రెడ్డి, రఫీక్, సుజాత, సరిత, శ్రీవాణి, అరుణ, పూర్వ విద్యార్థులు పోలాస ప్రదీప్, కుర్ర శ్రీధర్, లెక్కల సంతోష్, పడాల రాజ్‌కుమార్ తదితరులున్నారు.



## గుండె ఆపరేషన్‌కు లయన్స్ క్లబ్ చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల పరిదిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన మాచర్ల అనిల్ కుతూరు మాన్సీ (6) కి ఆపోలో ఆసుపత్రిలో గుండె అపరేషన్ ఉండగా అ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండడంతో ఆచిన్నారి గుండే అపరేషన్‌కు లయన్స్ క్లబ్ చొప్పదండి సభ్యులు మానవత్వంతో స్పందించి ఆర్థిక చేయూతను అందించారు ఈ మేరకు 14వేల రూపాయాల నగదును దాతల సహాకారంతో సేకరించి హైద్రాబాద్ ఆపోలో ఆసుపత్రికి వెళ్లి ఆ చిన్నారి తండ్రి అనిల్‌కు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో 320 జి రెండవ ఉప గవర్నర్ మోర భద్రేశం రీజనల్ చైర్మెన్ తన్నీరు రాజేందర్, చొప్పదండి క్లబ్ ఉపాద్యాక్షులు గొల్లపల్లి నరేష్, జిల్లా కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి మండల కార్యవర్గ సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో బిజేపి మండలశాఖ అద్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి అద్యక్షతన గ్రామీణ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. బిజేపి జిల్లా ఉపాధ్యాక్షులు గుర్రాల వెంకట్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. కార్యకర్తలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపుకోసం కలిసి కట్టుగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి, బిజేపి మాజీ బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యాక్షులు గంటల రమణారెడ్డి, మాజీ ఎంపిటిసిలు గొల్లసునంద గట్టయ్య, తోట కోటేష్, ఏలేటి తిరుపతి రెడ్డి, గుంట తిరుపతి, కుకట్ల తిరుపతి, యువమోర్చా మండలశాఖ అద్యక్షులు మొగిలి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణరెడ్డి, సీనియర్ నాయకులు గొపు మల్లారెడ్డి, బిజేపి మాజీ మండలశాఖ అద్యక్షులు శ్రీపాద రవి, బొంగోని తిరుపతిగౌడ్, గన్ను నర్సింహారెడ్డి, మ్యాకల రాము, తాళ్లపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిజెపి నేతలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. గతంలో ప్రతిపక్షం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజన్న ఆలయం కోసం 100 కోట్లు కేటాయించాలని కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేశారు. ఆలయానికి నిధులు కేటాయించకపోవడం అసమర్ధ పాలనకు నిదర్శమని బిజెపి నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, ఎస్‌సి మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, గుడిసె మనోజ్, పిన్నింటి హన్మండ్లు, వివేక్ రెడ్డి, బిల్ల కృష్ణ, నామాల శేఖర్, సగ్గు రాహుల్, నర్సయ్య, కిరణ్, మోక్షిత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో స్టార్టప్స్ ఇన్నోవేషన్స్ పై అవగాహన

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండల పరిధిలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ యంత్ర కళాశాలలో ఐఐసీ (ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్స్ సెల్), టీ.హబ్ వారి ఆద్వర్యంలో ఇంజనీరింగ్ తృతీయసంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్టార్టప్స్ ఇన్నోవేషన్స్ పై అవగాహన కల్పించినట్లుగా కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ కరీంనగర్ బి.నబీన్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు స్టార్ట్ అప్స్ నెలకొల్పడానికి కావలిసిన వనరులు, ప్రభుత్వరాయితీలు మరియు సహకారంపై అవగాహన కల్పించారు. అనంతరం జెని5 సంస్థాపకులు శివ గణేష్ మాట్లాడుతూ స్టార్ట్ అప్స్‌కు అవసరమయ్యే స్థానికంగా లభించే వనరులు ,ఆర్థికపరమైన అంశాలను గురించి సమగ్రంగా వశ్లేచించారు. ఈకార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్య దర్శి డి.శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ వి.వినోద్,ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ అధికారి ఎస్ .సతీష్,ఐఐసీ కన్వీనర్ జి.ఎస్ అరుణ్‌కమార్ తదితరులు పాల్గొన్నారు.




## నేడే గురుకుల స్పాట్ కౌన్సిలింగ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం ఎ వ ు ల వా డ ల ో నిర్వహించబడుతున్న బోయినిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు సుల్తానాబాద్ లో నిర్వహించబడుతున్న పెద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల యందు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా ఆడ్మిషన్లు నిర్వహించబడునని బోయినిపల్లి గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి 20, ఒకేషనల్ ఈటిలో 20 సీట్లు కలవని, ఉదయం సుల్తానాబాద్ గురుకులంలో 9 గంటలకు కౌన్సిలింగ్ ప్రారంభం అగునని తెలిపారు. కౌన్సిలింగ్ హాజరయ్యే విద్యార్ధులు ఒరిజినల్ సర్టిఫికేట్స్ వెంట తీసుకోని రాగలరని ఒక ప్రకటనలో ప్రిన్సిపల్ తెలిపారు.

## హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా రవీంద్రనాథ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా రవీంద్ర నాథ్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. హుజురాబాద్ ఇంచార్జీ డిపో మేనేజర్ గా గత కొన్ని నెలలుగా హుస్నాబాద్ డిఎం వెంకటేశ్వర్లు కొనసాగుతుండగా పూర్తిస్థాయి డిపో మేనేజర్ గా మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న రవీంద్రనాథ్ ను హుజురాబాద్ డిపో మేనేజర్ గా బదిలీ చేయగా ఆయన శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హుజురాబాద్ ఆర్టీసీ డిపోను లాభాల బాటలో పయనించేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన ప్రతి చోటికి బస్సును తిప్పేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు సంస్థ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే డిపోను రీజియన్ లోనే కాక రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలని డిఎం సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవీంథ్రనాథ్ ను ఆర్టీసీ ఏడిఎం సత్యనారాయణ, టిఐ 2 ఎల్. సారయ్య, ఉద్యోగులు టిఎస్ సింగ్, రాములు, అశోక్ రెడ్డి, ఉపేందర్, కిషోర్, రవీందర్, తదితర సిబ్బంది ఆయనకు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

చొప్పదండి వార్త

## మున్సిపల్ ఎన్నికలలో బిజేపి సత్తా చాటాలి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపల్ ఎన్నికలలో బిజేపి సత్తా చాటాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బిజేపి పట్టణశాఖ అద్యక్షులు బత్తిని ప్రశాంత్ అద్యక్షతన నిర్వహించిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బండి సంజయ్ గెలుపుకోసం కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను సాధించి మున్సిపల్‌పై బిజేపి జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్, గుండేటి శివశంకర్, మంద శ్రీరాం, జిట్ట కుమార్, అనుకారి సాయిక్రిష్ణ, వడ్లూరి సుధాకర్, చల్లా అనూష్, సిరిపురం గంగరాం, అనుమండ్ల రాజశేఖర్, ఎలిగేటి వికాస్, అనుమండ్ల కోటేష్, రాజు, స్వర్గం కళ్యాణ్, పవన్, గంగు సంపత్, దండె మహేష్, బొడిగె శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సెంట్రల్ లైటింగ్ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడం రోడ్డుకు ఇరువైపులా నీరు నిలువ ఉండి బురధమయంతో నాట్లు వేసి నిరసన తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య కేసులో విచారణ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన మునిగంటి కొమురయ్య కూతురు రాచకొండ మమత ఈనెల 25న ఆత్మహత్యకు పాల్పడగా కరీంనగర్ రూరల్ ఏసిపి కాశయ్య వారి ఇంటిని సందర్శించి విచారణ చెపట్టారు. ఈ సందర్భంగా మృతురాలి తల్లిదండ్రులను ఇతర సాక్షులను విచారించి వాంజ్మూలాన్ని నమోదు చేశారు. ఈ విచారణలో సిఐ ప్రకాష్ గౌడ్, ఎస్సై అనూష పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అన్న దాతలకు అండగా నిలుస్తుందని చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో పద్మశాలి సంఘం మండలశాఖ అద్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ రమేష్ ఆద్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్లు ఎల్లాల ఆదిరెడ్డి, జక్కుల అనిల్‌కుమార్, రెడ్డి సంఘం అద్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, ఇరుకుల్ల సంతోష్‌కుమార్, నాంపెల్లి వీరబ్రహ్మం, మాల సంఘం నాయకులు దొంత శ్రీదర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయున్ని నియమించాలి

## -- డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయున్ని నియమించాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ హుజురాబాద్, జమ్మికుంట జోన్ల సమావేశం హుజురాబాద్ లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ... గత నెలలో ఇచ్చిన ప్రమోషన్లలో ఎస్‌జిటి టీచర్లకు తీవ్ర నష్టం జరిగిందని, ఇప్పటికైనా ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయ పోస్ట్ కేటాయిస్తూ ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గత నెలలో ట్రాన్స్ ఫర్ అయిన టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎమ్. రఘు శంకర్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం మాదిరి గానే ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా బడ్జెట్ లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా తక్కువ నిధులు కేటాయించడం తీవ్ర నిరాశకు గురి చేసిందని అన్నారు. మరోక అతిధి రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... మూడవ తరగతి వరకు అంగన్‌వాడీలలో కలుపాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, దీని వల్ల ప్రాథమిక విద్య నిర్వీర్యం అవుతుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి మాట్లాడుతూ.... లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్లు పారదర్శకంగా జరపాలని ఏ ఒక్క ఉపాధ్యాయునికి నష్టం జరిగినా తీవ్ర ఉద్యమం చేస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ..... ప్రతి పాఠశాలలకు స్వావెంజర్లను నియమించాలని, అన్ని పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు పూరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు సారాల సంపత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందం, రత్నంలతో పాటు హుజురాబాద్, శంకరపట్నం, సైదాపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్రధర్, శ్రీనివాస్, రమేష్, వెంకటస్వామి, సదానందం, శ్రీనివాస్, వేణు లతో పాటు ఆరు మండలాల సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# వేములవాడ వార్త

## ఆలయ ఉద్యోగుల బదిలీలు నిలిపివేయాలి

### - ప్రభుత్వాన్ని కోరిన బిఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి

*వేములవాడ, ప్రభాతవార్త.*

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో పని చేస్తున్న ఉద్యోగుల బదిలీలు వెంటనే నిలిపివేయాలని బిఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆలయంలోని ఉద్యోగులు ఇక్కడ పని చేస్తూ, స్థానికంగా స్థిరపడి, వారి పిల్లలను చదివిస్తున్నారని, ఇప్పుడు మధ్యంతరంగా బదిలీలు చేపట్టడం వలన ఉద్యోగులు, వారి కుటుంబీకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, బదిలీలు వెంటనే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు చెల్లించే వేతనాలు సైతం ఆలయ హుండీ ఆదాయంతోనే చెల్లిస్తున్నారని, ప్రభుత్వ పరంగా ఆలయ ఉద్యోగులు కల్పించాల్సి న అన్ని సౌకర్యాలు కల్పించి, బదిలీలు వెంటనే నిలిపివేయాలని కోరారు.



## ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట

### -- మాజీ ఎంపిపి రంగు వెంకటేష్ గౌడ్

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ సబ్బండ వర్గాలకు సమతుల్యమైన సంపూర్ణ బడ్జెట్ గా తెలంగాణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నామని మాజీ ఎంపిపి రంగు వెంకటేష్ గౌడ్ శుక్రవారం వట్టెంలా లో విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్ లో విద్యా, వైద్య, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూనే విద్యుత్ సంక్షేమ, ఐటి రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్ అని గతంలో బిసిలకు కేవలం రూ. 4వేల కోట్లు కేటాయించి ఒక్క పైసా ఖర్చు చేయని బిఆర్ఎస్ సర్కార్ ను చూశామని, అలాగే ఎస్సి, ఎస్టి సంక్షేమానికి పెద్దపీట వేసిందని, రైతన్నలు సల్లగా ఉంటేనే రాష్ట్రం సుబిక్షంగా ఉంటుందని నమ్మిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఏకంగా 72వేల కోట్లు కేటాయించడం శుభపరిణామం అని, నీటి పారుదల కు 26వేల కోట్లను కలుపుకుంటే దాదాపు లక్ష కోట్లు అన్నదాత కోసమే కేటాయించాలని వారన్నారు. మొత్తానికి ప్రజా ప్రభుత్వం అంటే ప్రజా ఆమోదిత నిర్ణయాలు, కేటాయింపులు చేసే అమ్మలాంటి కాంగ్రెస్ తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని, జర రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి భట్టి విక్రమార్క కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వారి వెంట గ్రామశాఖ అధ్యక్షులు గుడిసె శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ ప్రాంతీయ దవాఖాను సందర్శించిన కాయకల్ప బృందం

*వేములవాడ, ప్రభాతవార్త.*

వేములవాడ ప్రాంతీయ దవఖానాను కాయకల్ప బృందం డాక్టర్ హరిప్రియ, డాక్టర్ సాయి కిరణ్, సురేష్ శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను, రికార్డులను ఈ సందర్భంగా బృందం పర్యవేక్షించింది. కాయకల్ప ఎక్స్ టర్నల్ అసెస్మెంట్‌లో భాగంగా ఆసుపత్రి రోగులకు అందుతున్న సేవలు, పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, సిబ్బంది పని తీరు, వ్యర్థాల సేకరణ, విద్యుత్ వినియోగం, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనానికి ప్రాధాన్యత ఇలా దాదాపు 8 విభాగాల్లో పరిశీలన చేశారు. దానికి సంబంధించి రికార్డులను కూడా వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సంతోష్ చారి, డాక్టర్ తిరుపతి, సుభాషిని, రత్నమాల, ఆఫీస్ సూపరింటెండెంట్ నాగరాజు, నర్సి ంగ్, సూపర్డెంట్ సంజీత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సి, బిసి హస్టల్ ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామంలో ఎస్సి, బిసి హస్టల్ ను శుక్రవారం ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ లో కల్పిస్తున్న మౌళిక వసతులను విద్యార్థి, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో వర్షాలు పడడం వల్ల గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్ లో వసతులను పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో కృష్ణ ప్రసాద్ ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ ను సాదారంగా ఆహ్వానించి పూల బొకెతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.... గ్రామాల్లో వర్షాభావం ఎక్కువ ఉండడం వల్ల ప్రజలకు అంటూ వ్యాధులు సొకే ప్రమాదం ఉందని, గ్రామాల్లో శానిటేషన్ పై దృష్టి సారించాలని ఎంపిడివో కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనుపమ, ఎంపిడివో కృష్ణ ప్రసాద్, ఎంపివో బషీరుద్దీన్, ఏపివో శారద, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్స య్య, కారోబార్ సదయ్య, తిరుపతి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 22వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమం

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల ప్రభావం తీవ్రమవుతన్నా తరుణంలో ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం వేములవాడ పట్టణంలోని 22వ వార్డులో కౌన్సి లర్ ఇప్పపూల అజయ్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులోని ఆయా ప్రాంతాల్లో విచ్చలవిడీగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను, చెత్తచెదారాన్ని తొలగించారు. డ్రైనేజీలలోని వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట మట్టిని పోసి చదును చేశారు. ఈ సందర్భంగా కౌన్సి లర్ అజయ్ మాట్లాడుతూ... వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రాబల్యం అధికంగా ఉన్న నేపథ్యంలో వార్డు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ జవాన్ శ్రీకాంత్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్ నాశనం

### - కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్

*వేములవాడ, ప్రభాతవార్త.*

చెడు వ్యసనాలకు అలవాటు పడితే ఆరోగ్యం క్షీణించి, భవిష్యత్ నాశనం అవుతుందని కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్కహాల్, ధూమపానం, డ్రగ్స్ మొదలైన మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై, మానసికంగా జరిగే ప్రభావాలపై శుక్రవార అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, మానసికంగా బలంగా ఉండాలని, అప్పుడే అనుకున్నవి సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇవి ప్రమోద్ కుమార్, డాక్టర్ విశ్వేశ్వర్, ఎఎన్ఎం జి.లలిత, ఆశా వర్కర్ పి.సరిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.అంజయ్య, విజయ భరత్ రెడ్డి, ఇ.మహేందర్, సంతోష్, అశోక్, దేవయ్య, రవీందర్, గోపి, శ్రీనివాస రావు, లత, మంగమ్మ, స్వప్న, ఆఫీస్ సిబ్బంది రాము, సంధ్యారాణి తదితరులున్నారు.



## నిరుపేదల సంక్షేమ బడ్జెట్

### - మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2024-25వ సంవత్సరం బడ్జెట్, ఇది నిరుపేదల రైతుల కొరకు పెద్దపీట వేశారని, ఈ బడ్జెట్‌కు రైతులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ అందరికీ హర్షించదగ్గ బడ్జెట్ అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ, స్థానిక ఎమ్మెల్యే విజయ రమణా రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్‌లో సంక్షేమపథకాలకు కేటాయించడం జరిగిందని, అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి అన్ని కుల సంఘాల వాళ్ళ వర్గాల వారికి బడ్జెట్ కేటాయించడం ఎంత గొప్ప ఆలోచన అన్నారు. రైతు కూలీలకు భూమి లేని వారి రైతు భరోసా కిద ప్రతి పేద కుటుంబానికి 12వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, తెలంగాణ ప్రజలంతా సంబురాలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయడానికి కంకణ బద్దులై ఉన్నారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - ఎంసిహెచ్ వైద్య సేవలపై రివ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం నిర్వహణ, ప్రభుత్వ ఆసుపత్రులలో



ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ఉన్న 100 పడకల మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. జిల్లాలో మరింత మంది మత్తు డాక్టర్లు, రేడియోలజిస్ట్, గైనకాలజిస్ట్‌లు అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లాలోని ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## విద్యా రంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

### - ఎబివిపి రాష్ట్ర నాయకులు అజయ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ ఏర్పడిందే విద్యార్థుల, నిరుద్యోగుల ఆత్మ బలిదానాల పునాదులపైన అని, నేడు విద్యా రంగాన్ని పూర్తి విస్మరిస్తూ నాణ్యమైన విద్యను అందించడం దేవుడెరుగు కానీ కనీస విద్యను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యా రంగాన్ని రాష్ట్ర బడ్జెట్‌లో విస్మరించారని ఎబివిపి రాష్ట్ర నాయకులు అజయ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. విద్యా రంగ విషయంలో గత ప్రభుత్వం పదేళ్ళ నిర్వీర్యం చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, నేడు విద్యార్థుల నిరుద్యోగుల ఆశయాలను, ఆశయాలపైన నీళ్లు చల్లే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగాన్ని విస్మరించడం, అరకొర నిధులు కేటాయించడం చాలా బాధాకరమని అన్నారు. కార్పొరేట్ విద్యా వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహి స్తుందని మండిపడ్డారు. బడ్జెట్‌ను పునరాలోచించి, విద్యా రంగానికి నిధులు అధికంగా కేటాయించాలని డిమాండ్ చేశారు.



## ధరణి సమస్యలు పరిష్కరించాలి

### ప్రభుత్వ భూములు గుర్తించాలి

### కోర్టు కేసులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

ధరణి సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ భూములు గుర్తించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఎమ్మార్వో అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్య




ప్రసాద్. గురువారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ఎమ్మార్వో ఆర్డీవోలతో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమస్యలు ప్రజా వాణి, ఫిర్యాదులు వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు, మండల వారీగా ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఎమ్మార్వోలకు సూచించారు. ప్రతి మండల ఎమ్మార్వో ఆఫీస్ భూమి వివాదాలు, కోర్టు కేసుల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రతి వివాదం ఉన్న భూముల్ని సత్వరమే, ధరణిలో నమోదు చేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్డీవోలు, మధుసూదన్, ఆనంద్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రూ.2లక్షల సురక్ష భీమా యోజన చెక్కు అందజేత

### వెల్ది యూనియన్ బ్యాంకు మేనేజర్ సుధాకర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ ప్రధానమంత్రి సురక్షభీమా యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెల్ది యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ బి.సుధాకర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన కుంభాల రామలక్ష్మీ(58)అనే మహిళ ప్రమాదవశాత్తు కొద్దికాలం క్రితం మృతిచెందింది. వెల్ది యూనియన్ బ్యాంకులో మృతురాలు రామలక్ష్మీ ప్రధానమంత్రి సురక్షభీమాయోజన పథకం కింద రూ.20ప్రీమియం చెల్లించి భీమాను చేసుకుంది. ఆమె మృతిచెందడంతో నామినీ అయిన భర్త కుంభాల అంజయ్యకు రూ.2లక్షల సురక్షభీమా చెక్కును బ్యాంకు మేనేజర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ యు.సాయిశివ, కృష్ణకాంత్, దివ్య, గ్రామ విఓఏలు అనిత, అరుణ గ్రామస్తులు పాల్గొన్నారు.

మంథని వార్త



## పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన మాకోటి లక్ష్మయ్య (55) పురుగుల మందు తాగి శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రెండు సంవత్సరాల నుంచి లక్ష్మయ్య కిడ్నీ సమస్యతో బాధ పడు తూ ఉండేవాడని, ఎన్ని ఆసుపత్రులకు తిరిగిన వ్యాధి నయం కాకవ వడంతో తీవ్ర మనస్థాపానికి గురై పత్తి చేను వద్దకు వెళ్లి పురుగుల మందు సేవించాడు. గమనించిన చుట్టూ పక్కల రైతులు కుటుంబ సభ్యులకు సమా చారం అందించగా, లక్ష్మయ్యను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి లక్ష్మయ్య మృతి చెందాడు. మృతుని భార్య వెంకట లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.

## పెరిక కుల కార్పొరేషన్‌కు రూ.50కోట్లు కేటాయించడం హర్షణీయం

### - చిత్ర పటాలకు ముత్తారం మండల పెరిక కులస్తుల పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త.

పెరిక కుల కార్పొరేషన్‌కు తెలంగాణ బడ్జెట్‌లో రూ.50కోట్లు కేటాయించడం హర్షణీయమని ముత్తారం మండల పెరిక కులస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ముత్తారం మండల పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో మచ్చుపేట గ్రామ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న చిత్ర పటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పెరిక కుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రూ.50 కోట్లు కేటాయించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పెరిక కుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏనాడూ ఏ పార్టీ కూడా పెరిక కుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిక కుల సంక్షేమానికి నిధులు కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందుల సదానందం, మాజీ ఉప సర్పంచ్ మార్త దేవేందర్, పెరిక సంఘం నాయకులు దుండె రాజేశం, బొద్దు రవీందర్, గొర్ల స్వామి, దుండె రాజేందర్, లైశెట్టి రామచంద్రం, లైశెట్టి మహేష్, కోట రాజేశం, అలిశెట్టి హరీష్, దుండె సతీష్, అల్లం రాకేష్, కానుగంటి అనిల్ తదితరులున్నారు.



# బడ్జెట్‌ల్లో రైతాంగానికి పెద్దపీట

## రైతు పక్షపాతి కాంగ్రెస్ సర్కార్

### గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరిచింది

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతాంగానికి పెద్దపీట వేసి రైతు పక్షపాతి కాంగ్రెస్ తెలిసేలా చేసిందని మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ పేర్కొన్నారు.సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ఆవిర్భావం తరువాత వ్యవసాయ రంగానికి పెద్ద పీట.72,659 కోట్ల బడ్జెట్ కేటాయింపు.కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ఫసల్ బీమా యోజన పథకంలో చేరడమే కాక భీమా ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని హామీ ఇవ్వడం రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనం.కానీ గత ప్రభుత్వం కనీసం పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పాపాన పోలేదని అన్నారు.వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం అందించేందుకు దేశంలో మరే రాష్ట్రంలోలేని విధంగా మొదటి సారి బడ్జెట్ కేటాయింపు జరిగిందని అన్నారు.మహిళా సొసైటీ సభ్యులకు సభ్యులకు 10 లక్షల ప్రమాద భీమా,ఇచ్చిన మాట ప్రకార జీవన్ అన్నగారి చొరవతో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ గత పదేళ్లలో విద్యారంగానికి క్రమంగా తగ్గిస్తూ వచ్చిన బడ్జెట్‌ను కాంగ్రెస్ సర్కార్ 7.3 శాతానికి పెంచడం హర్షనీయం.తద్వారా విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య మౌళిక వసతుల కల్పన ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నూతన భవనాల



నిర్మాణానికి బడ్జెట్ దోహదపడుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు పేదల ఆత్మ గౌరవం అని భావించిన రేవంత్ సర్కార్ బడ్జెట్ కేటాయింపులు చేసిందన్నారు.నూటికి నూరు శాతం ఇది పేదల బడ్జెట్.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నారు.

## వార్త కథనానికి స్పందన...!

### కేజిబివి పాఠశాల ఏర్పాటుకు భవనాల పరిశీలన....

### కలెక్టర్ ఉత్తర్వులతో స్పందించిన అధికారులు....

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో కెజిబివి పాఠశాల ఏర్పాటు చేయాలని బీర్‌పూర్ మండల ప్రజలు కోరుకుంటున్నట్లు వార్త దినపత్రికలో గత రెండు నెలల నుంచి ప్రచురితమవుతున్న కథనాలకు,యువకుల ఒత్తిడితో అధికారులలో కెజిబివి స్కూల్ ఏర్పాటులో కదలిక వచ్చింది.జూన్ 19,జూలై 11వ తేదిలలో వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం బీర్‌పూర్ మండలంలో కెజిబివి పాఠశాల ఎక్కడ..? విద్యాశాఖ నిర్లక్ష్యం ఇప్పటి వరకు తెరుచుకొని కెజిబివి పాఠశాలలు అనే కథనాలు వరుసగా ప్రచురితం కావడంతో పాటు యువకులు నురా వినోద్ ఇతర నాయకులు విన్నపాలతో కెజిబివి పాఠశాల ఏర్పాటుకు అధికారులలో కదలిక వచ్చింది.అందులో భాగంగా తుంగూర్ గ్రామంలో భవనాలను గురువారం రోజు మండల ఎంఈవో భీమయ్య కస్తూర్బా సెక్రెటరీ ఆఫీసర్ అనుపమ పరిశీలించారు. భవనాల పరిశీలన పూర్తి వివరాలను కలెక్టర్‌కు పంపించి అప్రూవల్ వచ్చిన తర్వాత త్వరలోనే కెజిబివి పాఠశాల ఏర్పాటు ప్రక్రియ మొదలు చేస్తామని ఎంఈఎ తెలిపారు. మండలంలో కెజిబివి పాఠశాల ఏర్పాటు గురించి ముందుగా వార్తాపత్రికలో ప్రచురించి అధికారులలో కదలిక తీసుకురావడంలో కృషి చేసినందుకు గాను మండల ప్రజలు,యువకులు వార్త దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.




## కార్మికుల క్వార్టర్స్ కార్మికులకు కేటాయించండి

*రామగిరి, ప్రభాతవార్త :*

రామగిరి మండలం సెంటనరీ కాలనీలో ఆర్జి3 సింగరేణి కంపెనీకి సంబంధించిన క్వార్టర్లు గతంలో ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఇతర రాజకీయ పార్టీల వారికి క్వార్టర్లు కేటాయించారు. అట్టి క్వార్టర్లని కార్మికులు అవసరాలను దృష్టిలో పెట్టుకొని గతంలో కేటాయించిన క్వార్టర్లను తిరిగి సింగరేణి సంస్థకే వెనక్కి తీసుకోమ్మని అధికారులకు మంత్రి శ్రీధర్‌బాబు తెలియజేయడం జరిగిందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆర్‌జి3 పరిధిలోని ఇతర రాజకీయ పార్టీల నాయకులు కూడా శ్రీధర్‌బాబు లాంటి ప్రజా నాయకుడిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



## కార్యదర్శులను సన్మానించిన మాజీ ఎంపీపీ

*రామగిరి, ప్రభాతవార్త :*

రామగిరి మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో తాజామాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా బదలీపై




రామగిరి మండలంకు విచ్చేసిన గ్రామపంచాయతీల కార్యదర్శులను అదేవిధంగా రామగిరి మండలం నుండి బదిలీపై వెళ్లిన గ్రామపంచాయతీల కార్యదర్శులను స్వీట్ తినిపించి శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు చేసిన సేవలను గుర్తుచేస్తు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజరాణి, సూపరిండెంట్ ఉమేష్, ఈసీ లక్ష్మణ్, షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ ఈజీఎఫ్ స్టాఫ్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయంలోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం సందర్శనలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకురాలు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

బిఆర్ఎస్ వరి 2ంగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల మ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శన శుక్రవారం జరిగింది. ఈ సందర్శనలో పెద్దపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ వరి 2ంగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్ర పూరితంగా మాట్లాడిందని, ప్రస్తుత వర్షాకాలంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిండుగా కనిపిస్తుందని, కాంగ్రెస్ కుట్రలకు ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష స్థానిక విలేకరులకు తెలిపారు.



## డిసివో రఘువరన్‌ను సన్మానించిన పిఎసిఎస్ చైర్మన్లు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా సహకార సంఘాల అద్యక్షుల ఫోరం తరపున జగిత్యాల జిల్లాకు,జిల్లా సహకార అధికారిగా నూతనంగా డివై సిఈవోని



మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పి.మహిపాల్‌రెడ్డి, కల్లెడ ప్యాక్స్ చైర్మన్ సందీప్‌రావు,నంచర్ల ప్యాక్స్ చైర్మన్ వేణుగోపాల్,జైన ప్యాక్స్ చైర్మన్ నరేష్,రాయికల్ ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,చందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావులు పాల్గొన్నారు.

## పశు వైద్యాధికారికి ఘనంగా వీడ్కోలు

*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండల పశు వైద్యాధికారి డాక్టర్ నితిన్ కుమార్ సిద్దిపేట జిల్లా మ్రరి ముత్యాల మండలానికి బదిలీపై వెళ్లడంతో చందుర్తి మండల బిజెపి



నాయకులు శుక్రవారం వైద్యాధికారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా చందుర్తి మండల ప్రజలకు మూగ జీవాలకు సేవలు అందించి విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ వేకువ జామున్నే పాడి పశువులకు చికిత్సలు అందించి, బాధ్యతపై చెరగని ముద్ర వేసి మండల ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చిర్రం తిరుపతి, మ్రరి రాజు, గడికొప్పుల జీవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూడా పశు వైద్యాధికారిని సన్మానించారు. ఇక్కడ నాయకులు బత్తుల కుమార్, పోతరాజు నగేష్ పాల్గొన్నారు.

## కాకతీయ విద్యాసంస్థలో బోనాల పండుగ

*రామగిరి, ప్రభాతవార్త :*

ఆషాడమాసాన్ని పురస్కరించుకొని రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్ రత్నాపూర్ గ్రామ పరిధిలోని కాకతీయ హైస్కూల్‌లో అత్యంత ఉత్సహాంగా భక్తిశ్రద్ధతో బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థులు ఇంటి వద్దనే బోనంను అందంగా అలంకరించుకొని పాఠశాలకు సాంప్రదాయ దుస్తులతో హాజరుకాగా, పలువురు విద్యార్థులు పోతురాజుల విన్యాసాలతో వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం అన్నం, పాలు, పెరుగు, పసుపు, కుంకుమ, బెల్లం తదితర వాటితో బోనం చేసి అమ్మవారికి సమర్పించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని పాఠశాల ప్రిన్సిపాల్ రావుల కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, మల్లేష్, కృష్ణమూర్తి, మమత, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు ఛలో హైదరాబాద్ కార్యక్రమం

**- ఐదవ రోజుకు చేరిన రిలే నిరహారదీక్షలు**

**- ఇందిరా పార్క్ వద్ద దర్నాకు తరలిరావాలి - కార్మిక సంఘాల నాయకుల పిలుపు**



**సిరిసిల్ల బ్యూరో, జూలై 26, ప్రభాతవార్త:** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి దీనిపై ఆదారపడిన నేతన్నలందరికి వెంటనే ఉపాది కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరహారదీక్షలు కొనసాగుతున్నాయి. సిరిసిల్ల వపర్‌లూం వస్త్ర పరిశ్రమ అనుబంద సంఘాల (జేఏసి) ఆద్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన రిలే నిరహారదీక్షలు శుక్రవారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఆందోళనలో బాగంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు శనివారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. పవర్‌లూం పరిశ్రమలో పది హెపిల వరకు ఉచిత విద్యుత్ అందించాలని, ఆపైన నాలుగవ కేటగిరి కింద పరిగణించి 50 శాతం సబ్సీడి అందించాలని డిమాండ్ చేస్తున్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వని పక్షంలో జనతా వస్త్ర పథకాన్ని ప్రవేశపెట్టి సంవత్సరానికి 15 కోట్ల మీటర్ల ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు ఉపాది కల్పించాలని, యారన్ డిపో ఏర్పాటు చేసి ప్రభుత్వమే యారన్ సరఫరా చేయాలని సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి 10 లక్షల క్యాష్ క్రెడిట్ అందించాలని డిమాండ్ చేస్తున్నారు. బతుకమ్మ చీరలకు సంబందించి కార్మికులకు రావాల్సిన 2023 సంవత్సరం పది శాతం యారన్ సబ్సీడిని వెంటనే విడుదల చేయాలని, బతుకమ్మ పెండింగ్ బకాయిలను చెల్లించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వర్కర్ టూ ఓనర్ పథకం వెంటనే పూర్తి చేసి కార్మికులను యజమానులుగా మార్చి శాశ్వత పరిష్కారం చూపాలని యారన్ కొనుగోలుపై 20 శాతం సబ్సీడిని అందించి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరుతున్నారు. కార్మికుల సంక్షేమ పథకాలు పది శాతం యారన్ నేతన్నకు చేయూత, నేతన్న భీమా పథకాలను యథావిదిగా అమలు చేయాలని, ప్రభుత్వం సిరిసిల్లలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విదంగా నేత బజారును ఏర్పాటు చేయాలని జేఏసి నేతలు డిమాండ్ చేస్తూ ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మూషం రమేష్, పంతం రవిలు మాట్లాడుతూ నేతన్నలకు ఉపాది కల్పిండంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు శనివారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. హైదరాబద్ ఇందిరా పార్క్ వద్ద దర్నా నిర్వహిస్తున్న కార్యక్రమంలో వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, అనుబంద సంఘాల కార్మికులు, ఆసాములు, యజమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్ ఇందిరా పార్క్ దర్నా చౌక్ వద్దకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ యజమానులు, కార్మికులు, ఆసాములు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రీ స్కూల్ విధుల నిర్వహణ పట్ల అంగన్‌వాడి టీచర్లకు సంపూర్ణ అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖపై అధికారులతో సమీక్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాన్ని పూర్వ విద్య కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో ప్రీ స్కూల్ విధుల నిర్వహణ పట్ల అంగన్‌వాడీ టీచర్లకు సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాల పని తీరు, అంగన్‌వాడీ టీచర్లు సహాయకుల ఖాళీలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, పూర్వ విద్యార్థుల కేంద్రాల ఏర్పాటుకు అంగన్‌వాడీ టీచర్లకు అందించిన శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా ఏర్పాటు చేయడంలో ఉద్దేశ్యం ప్రతీ ఒక్క అంగన్‌వాడీ టీచర్‌కు పూర్తి స్థాయిలో అర్ధంకావాలని, మాస్టర్, ట్రైనర్లు క్షేత్ర స్థాయిలో అంగన్‌వాడీ టీచర్ల విధి నిర్వహణను పరిశీలించి, ప్రభుత్వ లక్ష్యాలు అమలవుతున్నాయో లేదో పరిశీలించాలని, అవసరమైన చోట అంగన్‌వాడీ టీచర్లను చిన్న చిన్న గ్రూపులుగా చేసి, వారి ప్రీ స్కూల్ టీచర్ శిక్షణ అందజేయాలని అన్నారు. అంగన్‌శాడీ కేంద్రాలలో గర్బిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, గర్బిణులు రెగ్యూలర్‌గా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని సూపర్ వైజర్ పర్యవేక్షించాలని, గర్బిణులు రాని పక్షంలో దానికి గల కారణాలను తెలుసుకుంటూ వారిని ఫాలో అప్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికా రౌఫ్ ఖాన్, సిడిపిఓ కవిత, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లకు గంజాయి కిట్లు

**-డ్రంక్ డ్రైవ్ తరహాలో తరుచు తనీఖిలు - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు గంజాయి కిట్లు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలంయలో గంజాయి కిట్లు లను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లా పోలీస్ విన్నూత కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని అన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెష్పల్ డ్రైవ్‌లు,నార్కోటికి జగిలాతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అన్నారు. గంజాయి మత్తు పదార్ధాలను అక్రమ రవాణాకు చెక్ పెడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అన్నారు. గంజాయి పదార్ధలను అక్రమ రవాణాకు చెక్ పెడుతూ గంజాయిని పట్టుకుంటున్నారే గాని వాటిని సేవించే వారిని గుర్తిచండం కష్టంగా మారిందని అన్నారు. ఈ నేఫథ్యంలో తెలంగాణ పోలీస్ గంజాయి తాగే వారిని గుర్తించడాని అన్ని పోలీస్ స్టేషన్లలోకి గంజాయి టెస్ట్‌లు నిర్వహించి వాటికి బానిసైన వారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి సేవించే వారు పోలీసుల చేతిలె తప్పించుకోలేరని హెచ్చరించారు. జిల్లాలో గంజాయి కిట్ల సహాయంతో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకోని, 390 గ్రాములు గంజాయి, 05 గంజాయి సిగిరేట్లు, స్వాదినం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ పోలీస్ అధికారులు పాల్గొన్నారు





# తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్

**- అభిషేక్ మొహంతి**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి,ఐపీఎస్ తనిఖీ చేశారు.కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేశారు.వాటికి గల కారాణాలు అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు.విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ప్రతి నెల నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టిన నూతన చట్టాలను అమలు జరిగేలా చూడాలన్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా సర్కిల్ పరిధిలోని అధికారుల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.పెండిగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు.తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలో ఎక్కువగా రాష్ట్ర రహదారి విస్తరించి ఉన్నందున తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్ గా గుర్తించి,అవసరమైతే ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.అక్రమ ఇసుక రవాణా,పీడిఎస్ బియ్యం,పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం,తగిన కేసులు నమోదు చేసి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్రే స్వామీ ఇతర అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# సఖీ వన్ స్టాఫ్ కేంద్రం ద్వారా అందించే సేవలు విస్తృతంగా ప్రచారం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- సఖి కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం, బాలల రక్ష భవన్‌లను తనిఖీ చేసిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సఖీ వన్ స్టాఫ్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సఖీ కేంద్రం, తెనుగు వాడలోని అంగన్‌వాడీ కేంద్రం, శ్రీనివాస థియేటర్ సమీపంలో గల బాలల రక్ష భవనన్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింసల నుంచి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి సఖీ వన్ స్టాఫ్ సెంటర్ కృషి చేస్తుందని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా సఖీ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించాలని, ప్రతి మహిళకు సఖీ కేంద్రం పట్ల అవగాహన వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్‌వాడీ కేంద్రాలు పని చేయాలని, ఇందులో భాగంగా ప్రతి రోజూ నిర్దేశించిన కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో రెగ్యూలర్‌గా పిల్లల ఎదుగుదలను మానిటరీ చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న సఖీ కేంద్రం భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రహారీ గోడ, గేట్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి, సఖీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రంగంపల్లిలో ఉన్న బాయ్స్ హాస్టల్‌ను కలెక్టర్ సందర్శించి, నిర్వహకులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ కవిత, సఖీ సెంటర్ కో ఆర్డినేటర్ స్వప్న, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

